

రాజధాని అమరావతిలో ఏర్పాటు చేస్తున్న క్వాంటమ్ వ్యాలీ రాష్ట్రాభివృద్ధికే కాదు, భారత్‌ను గ్లోబల్ క్వాంటం టెక్ మ్యాప్‌పై బలంగా నిలబెట్టే కీలక అడుగు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో ఇది అంతర్జాతీయ పరిశోధన, స్టార్టప్‌లకు కేంద్రంగా మారనుంది.

**ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ**



సోమవారం 09.02.2026

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 33 సంచిక - 293 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00


## ప్రపంచ పర్యాటక పటంలో ఆంధ్రప్రదేశ్

# 'అజ్ఞాత అద్భుతాలు'

- ఆంధ్రప్రదేశ్ 'అజ్ఞాత అద్భుతాల' ఆవిష్కరణకు పర్యాటక శాఖ వినూత్న ప్రయోగం
- ఇన్‌ఫ్లుయెన్సర్ల ద్వారా గ్రామీణ పర్యాటకానికి కొత్త ఊపిరి
- వాలంటీర్ యాత్ర సంస్థతో వ్యూహాత్మక భాగస్వామ్యం..తద్వారా 9 మిలియన్లకు పైగా వ్యూస్, 1,000కి పైగా బుకింగ్ ఎంక్వైరీలు
- తక్కువ ఖర్చుతో ఏపీ పర్యాటకానికి జాతీయ స్థాయిలో భారీ గుర్తింపు - అత్యధిక ప్రభావం చూపే సరికొత్త ప్రచార నమూనాకు శ్రీకారం





**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** : ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగాన్ని కేవలం కొన్ని ప్రసిద్ధ ప్రదేశాలకే పరిమితం చేయకుండా, రాష్ట్రంలోని ప్రతి గ్రామీణ ప్రాంతాన్ని ఒక విశిష్ట పర్యాటక కేంద్రంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, ఎండి ఆమ్రపాలి కాటల పర్యవేక్షణలో 'వాలంటీర్ యాత్ర' సంస్థతో కలిసి చేపట్టిన వినూత్న డిజిటల్ క్యాంపెయిన్ అనూహ్య ఫలితాలను సాధించిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

వివరాల్లోకి వెళ్తే .. ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ రాష్ట్రంలోని అపురూపమైన పర్యాటక ప్రాంతాలను, గ్రామీణ సంస్కృతిని జాతీయ స్థాయిలో ప్రమోట్ చేసేందుకు 'వాలంటీర్ యాత్ర' సంస్థతో కలిసి చేపట్టిన వినూత్న ప్రచార కార్యక్రమం అద్భుత ఫలితాలను సాధించింది. కేవలం వాణిజ్య ప్రకటనలకే పరిమితం కాకుండా, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల ద్వారా క్షేత్రస్థాయి అనుభవాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం.

**రెండు దశల్లో సత్ఫలితాలనిచ్చిన పర్యాటక ప్రయాణం** : రెండు దశల్లో సాగిన పర్యాటక ప్రయాణం సత్ఫలితాలనిచ్చింది. ఢిల్లీ, రాజస్థాన్, అస్సాం, మహారాష్ట్ర, తెలంగాణ, ఉత్తరప్రదేశ్,మధ్యప్రదేశ్ కు 11 మంది ప్రముఖ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు మొదటి దశలో 2025 డిసెంబర్ 13 నుండి 20 వరకు వారం రోజుల పాటు విశాఖపట్నం - అరకు వ్యాలీ - లంబసింగి ప్రాంతాల్లో పర్యటించారు. వీరి ద్వారా సుమారు 80-100 అత్యుత్తమ నాణ్యత కలిగిన వీడియోలు, డ్రోన్ షాట్లు, సినిమాటిక్ ట్రావెల్ ఫిల్మ్ తో రూపొందిన 80-100 కంటెంట్ వీడియోలు సుమారు 40 లక్షల మందికి పైగా వీక్షకులను ఆకట్టుకున్నాయి. వీరికి సోషల్ మీడియాలో 3 నుండి 6 లక్షల మంది ఫాలోవర్లు ఉండటంతో రాష్ట్ర పర్యాటక ప్రాంతాలు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాయి.. 2026 జనవరి 13-17 వరకు కోనసీమ సంక్రాంతి సంబరాలు,

మిగతా 2లో...

## మార్చి 31 నాటికి దేశంలో నక్సలిజం అంతం: అమిత్ షా



- రాయ్‌పూర్‌లో 'ఛత్తీస్‌గఢ్ ఏ25' కార్యక్రమంలో స్పష్టం
- అధికారులతో సుదీర్ఘ సమీక్ష... రాష్ట్రాల మధ్య కట్టుదిట్టమైన సమన్వయానికి ఆదేశం

**నేషనల్ బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):** దేశంలో నక్సలిజానికి త్వరలోనే తెరపడనుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. అనుకున్నట్లే మార్చి 31 నాటికి దేశంలో నక్సలిజం పూర్తిగా అంతమవుతుందని స్పష్టంగా ప్రకటించారు. రెండ్రోజుల పర్యటన నిమిత్తం ఛత్తీస్‌గఢ్‌కు వెళ్లిన ఆయన, రాయ్‌పూర్‌లో జరిగిన 'ఛత్తీస్‌గఢ్ ఏ25' కార్యక్రమంలో పాల్గొని, అనంతరం యాంటీ నక్సల్ ఆపరేషన్లపై ఉన్నతాధికారులతో సుదీర్ఘంగా మంతనాలు జరిపారు.

ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను అమిత్ షా 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. నక్సలిజం నిర్మూలనకు చేపట్టిన భద్రతా ప్రధాన వ్యూహాలు, మౌలిక వసతుల విస్తరణ, మావోయిస్టులకు నిధులు అందకుండా చేసే చర్యలు లెఫ్ట్ వింగ్ ఉగ్రవాదంపై పోరులో అద్భుతమైన ఫలితాలు ఇస్తున్నాయని తెలిపారు. "ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు పాజిటివ్ ఫలితాలు ఇచ్చాయి. మార్చి 31 కన్నా ముందే నక్సలిజం అంతమవుతుంది" అని పేర్కొన్నారు.

రాష్ట్రాల మధ్య మరింత కట్టుదిట్టమైన సహకారం అవసరమని, నక్సలైట్లు ఇతర రాష్ట్రాల్లోకి పారిపోకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణు డియో సాయి, ఉప ముఖ్యమంత్రి విజయ్ వర్మ, కేంద్ర హోం సెక్రటరీ, ఐబీ డైరెక్టర్, ఇంటర్నల్ సెక్యూరిటీ స్పెషల్ సెక్రటరీతో పాటు సీఆర్పీఎఫ్, బీఎస్ఎఫ్, ఐటీబీపీ, ఎస్ఐఏ దళాల డైరెక్టర్ జనరల్స్ పాల్గొన్నారు. అలాగే ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మహారాష్ట్ర, జార్ఖండ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ఉన్నతాధికారులు కూడా హాజరయ్యారు.

'ఛత్తీస్‌గఢ్ ఏ25' కార్యక్రమంలో మాట్లాడుతూ అమిత్ షా, అభివృద్ధి లేకపోవడమే మిగతా 2లో...

## నీట్ యూజీ 2026 నోటిఫికేషన్ విడుదల..



**హైదరాబాద్ (జర్నలిస్ట్ ఫైల్):** నీట్-యూజీ 2026 నోటిఫికేషన్ విడుదలైంది. దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ పరీక్షకు సంబంధించి రిజిస్ట్రేషన్లు ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్ష ద్వారా ఎంబీబీఎస్, బీడీఎస్, ఆయుష్ కోర్సులు, బీవీఎస్సి, ఏహెచ్, బీహెచ్ఎంఎస్‌తోపాటు బీఎస్సీ నర్సింగ్ (ఎమ్మెన్నెస్) వంటి కోర్సుల్లో సీట్లను భర్తీ చేస్తారు. నేటి నుంచి నీట్ రిజిస్ట్రేషన్లను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) తమ సైట్ neet.nta.nic.in లో ప్రారంభించింది. నెల రోజులపాటు దరఖాస్తు చేసుకోవచ్చు. అంటే వచ్చే మార్చి 8, రాత్రి 9 గంటలవరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. అలాగే ఫీజు చెల్లించేందుకు అదే రోజు రాత్రి 11.50 గంటల వరకు అవకాశం ఉంది. అప్లికేషన్లలో పొరపాట్లు సరిదిద్దుకునేందుకు మార్చి 10-12 వరకు అవకాశం ఉంది. మే 3న, ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఐదు గంటల వరకు పరీక్ష నిర్వహిస్తారు.

## 92 మంది విద్యార్థుల అస్వస్థత



- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ సీరియస్
- దేవరపల్లి ఆశ్రమ బాలుర హాస్టల్ ఘటనపై దర్యాప్తు చేయాలి

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** పోలవరం జిల్లా రంపచోడవరంలోని దేవరపల్లి ఆశ్రమ బాలుర హాస్టల్‌లో విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ ఘటనలో 92 మంది విద్యార్థులు వాంతులు, కడుపునొప్పి, జ్వరం, డయేరియా వంటి లక్షణాలతో అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్నారని తెలిపారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రస్తుతం మారేడుమిల్లి, రంపచోడవరం ఏరియా ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని వారి తల్లిదండ్రులు, బంధువులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని సూచించారు.

ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి పూర్వాపరాలు వెలికితీసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ మేరకు బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేసినట్లు తెలిపారు.

# ఏపీ ఎన్జీజీఓ ఎన్నికలు ఏకగ్రీవం



- మళ్లీ విద్యాసాగర్-రమణలకే రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బాధ్యతలు
- ఉద్యోగుల ఆశల ప్రతిరూపంగా ఎన్నికలు
- జింఖానా గ్రౌండ్స్‌లో ఘన ప్రమాణ స్వీకారం
- 26 జిల్లాల నుంచి భారీ హాజరు

ఉద్యోగుల హక్కుల కోసం పోరాటమే ఊపిరిగా 75 ఏళ్లుగా ముందుకు సాగుతున్న ఏపీ ఎన్జీజీఓ సంఘానికి ఈ రోజు చరిత్రలో మరో సువర్ణాధ్యాయం చేరింది. రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చిన వేలాది మంది ఉద్యోగుల నినాదాలతో విజయవాడ దద్దరిల్లింది. ఆశ, ఆత్మవిశ్వాసం, ఐక్యతతో నిండిన ఈ ఎన్నికలు... సంఘ బలాన్ని మరోసారి నిరూపించాయి. ఏకగ్రీవంగా తిరిగి ఎన్నికైన అలపర్తి విద్యాసాగర్, డీవీ రమణల నాయకత్వానికి లభించిన ఈ అపూర్వ మద్దతు... ఉద్యోగుల పోరాటానికి నూతన శక్తిని, ఉద్యమానికి కొత్త జోష్‌ను నింపింది.

2

## నేడు సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శుల సమావేశం

- జీఎస్డీపీ, స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాలు, పదిసూత్రాలపై చర్చ
- ఆదాయార్జన శాఖలు, కేంద్ర ప్రాయోజిత పథకాలు, పీపీపీ ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష
- సమావేశానికి వర్చువల్‌గా హాజరుకానున్న కలెక్టర్లు, ఎస్పీలు

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సోమవారం మంత్రులు, కార్యదర్శుల సమావేశం జరుగనుంది. సచివాలయంలో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకూ ఈ సమీక్ష నిర్వహించనున్నారు. మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులు ఈ సమావేశానికి హాజరుకానున్నారు. అలాగే జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు వర్చువల్‌గా ఈ సమావేశంలో పాల్గొననున్నారు. జీఎస్డీపీ వృద్ధిరేటు, స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాల్లో భాగంగా పది సూత్రాల అమలు, ఆదాయార్జన శాఖలు, కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించిన యాక్షన్ ప్లాన్ పై ముఖ్యమంత్రి సమీక్షించనున్నారు. వీటితో పాటు రాష్ట్రంలోకి వచ్చిన వివిధ పెట్టుబడులు, ప్రస్తుతం రాష్ట్రంలో చేపట్టిన పీపీపీ ప్రాజెక్టుల పురోగతి అంశాలపై కూడా సమావేశంలో చర్చ జరగనుంది. రియల్ టైమ్ గవర్నెన్సు లో భాగంగా అవేర్, డేటా లేక్ సహా పాలనలో ఏఐ టూల్స్ ఇతర సాంకేతికత వినియోగంపై కూడా ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేయనున్నారు. రాష్ట్రంలోని యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పన, వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ విధానం అమలు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సహా రాష్ట్రంలో శాంతిభద్రతల అంశంపై కూడా ముఖ్యమంత్రి సమీక్షించనున్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో శాఖలు తీసుకోవాల్సిన కార్యాచరణ, చేరుకోవాల్సిన లక్ష్యాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులు, కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు దిశానిర్దేశం చేయనున్నారు.

## డేటా సెంటర్లకు ట్యాక్స్ హాలిడేతో ఏపీకి ప్రయోజనం: పెమ్మసాని



**విశాఖపట్నం (జర్నలిస్ట్ ఫైల్):** ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌తో ఏపీకి అనేక ప్రయోజనాలు కలగనున్నాయని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. డేటా సెంటర్లకు ట్యాక్స్ హాలిడే ఇస్తున్నారని.. దీంతో ఏపీకి ప్రయోజనం చేకూరనుందని చెప్పారు. ఉద్యోగాలు పెరుగుతాయని.. తద్వారా అనేక డేటా సెంటర్లు రాష్ట్రానికి వచ్చే అవకాశముంటుందన్నారు. 16వ ఆర్థిక సంఘం ద్వారా అధిక శాతం నిధులు ఏపీకి వచ్చేలా నిర్ణయాలు తీసుకుంటామన్నారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు కృషితో ఎన్నో అద్భుత కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. విశాఖపట్నంలో నిర్వహించిన మీడియా సమావేశంలో తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో కలిసి పెమ్మసాని మాట్లాడారు.

"దేశంలో సామాన్యుల నుంచి వ్యాపారులు వరకు అందరికీ ఉపయోపడేలా.. వారి జీవన ప్రమాణాలు మెరుగుపరిచేలా బడ్జెట్ ఉంది. జీవిత బీమా, ఆరోగ్య బీమాపై పన్ను జీరో చేశారు. వస్తువుల ధరలు తగ్గించడం వల్ల ప్రజలకు భారం తగ్గుతుంది. రక్షణ రంగానికి కేటాయింపులను 21 శాతానికి పెంచారు. ఏడు హైస్పీడ్ రైలు కారిడార్లు ఏర్పాటు చేయబోతున్నారు. అందులో ఏపీ కూడా ఉంటుంది. వీబీజీ రామ్‌జీ పథకానికి మరో రూ.10వేల కోట్లు అదనంగా కేటాయించారు. జగన్ హయాంలో 90కి పైగా ప్రభుత్వ పథకాలు మరుగున పడ్డాయి. ఆయన అర్ధంతరంగా ఆపేసిన పథకాలకు సంబంధించిన పనులకు వడ్డీలు చెల్లించి మరీ కూటమి ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చింది" అని పెమ్మసాని వివరించారు.

## భారతదేశంలో నివసించే ప్రతిఒక్కరూ హిందువే



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్)** :భారతదేశంలో నివసించే ప్రతిఒక్కరూ హిందువే అని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. 100 సంవత్సరాల సంఘ్ ప్రయాణం అనే కార్యక్రమంలో మోహన్ భగవత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందూ అనేది నామవాచకం కాదని, భారతదేశ నాగరిక స్వభావాన్ని ప్రతిబింబించే విశేషణం అని వ్యాఖ్యానించారు. భారత్ లోని ముస్లింలు, క్రైస్తవులు ఈ దేశానికి చెందినవాళ్లే అని చెప్పారు. మిగతా 2లో...

## నేడు మెడికల్ కౌన్సిల్ ఎన్నికలు

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్-2026 ఎన్నికలు సోమవారం జరగనున్నాయి. సెకండరీ హెల్త్ డైరెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబును రిటర్నింగ్ అధికారిగా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. రాష్ట్రంలో 56,374 మంది వైద్యులు ఈ ఎన్నికల్లో పాల్గొననున్నారని చక్రధర్ బాబు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మొత్తం 84 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని, సోమవారం ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఖజూఎ౩.ఖజూ.స్త్రశీజ.ఱఅ ద్వారా ఆన్లైన్ విధానంలో ఓటింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఓటర్ల సహాయార్థం చాట్బోట్, హెల్ప్ డెస్క్ (9000780707, 9154032856) నెంబర్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అర్హత గల నమోదిత వైద్యులందరూ నిర్ణీత సమయంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన ఈ నెల 10న ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందని వెల్లడించారు.

## ప్రపంచ పర్యాటక పటంలో ఆంధ్రప్రదేశ్ 'అజ్ఞాత అద్భుతాలు'



(మొదటి పేజీ తరువాయి)

సంక్రాంతి పండుగ వైభవాన్ని చాటిచెప్పేలా కోనసీమలో రెండవ దశ పర్యటన సాగింది. అయోధ్య, కోల్‌కతా, ముంబై, ఒడిశా వంటి నగరాల నుండి వచ్చిన ఇన్‌ఫ్లుయెన్సర్లు భోగి మంటలు, ప్రభల తీర్థం, స్థానిక ఆచారాలను స్వయంగా అనుభవించి సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఆత్రేయపురం, అంతర్వేది, రాజమండ్రి వంటి ప్రాంతాల అందాలను వీరు అద్భుతంగా ఆవిష్కరించారు. ఈ దశలో కేవలం 30 రీల్స్ ద్వారానే 5 మిలియన్ల వ్యూస్ లభించాయి. ప్రధానంగా కోనసీమ ప్రభల తీర్థాన్ని జాతీయ స్థాయికి తీసుకెళ్లడంలో వీరి కృషి అభినందనీయం.

**ఆర్థికంగా ఊతమిస్తున్న కొత్త నమూనా :** సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ల ఆలోచనలతో పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో పర్యాటక శాఖ అధికారులు సాంప్రదాయ భారీ ప్రకటనల ఖర్చు లేకుండా, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల ద్వారా చేపట్టిన ఈ ప్రచారం వల్ల గత నెల రోజుల్లోనే 1,000కి పైగా బుకింగ్ ఎంక్వైరీలు సాధించారు. వీటిని వెంటనే రాష్ట్రంలోని రిజిస్టర్డ్ టూర్ ఆపరేటర్లకు బదిలీ చేయడం ద్వారా స్థానిక హోమ్‌స్టేలు, గిరిజన గైడ్లు మరియు స్థానిక కళాకారులకు నేరుగా ఉపాధి లభించింది. తద్వారా పర్యాటక శాఖ అత్యంత నాణ్యమైన కంటెంట్ బ్యాంక్‌ను రూపొందించుకోవడే గాక స్థానిక ఆర్థిక వ్యవస్థకు చేదోడుగా నిలిచింది.

**భవిష్యత్ ప్రణాళిక:** ఈ ప్రయోగం విజయవంతం కావడంతో, రాష్ట్రవ్యాప్తంగా 'ఆర్ట్ విలేజ్‌ల' (కళా గ్రామాలు) అభివృద్ధికి, హోమ్‌స్టే నెట్‌వర్క్ విస్తరణకు పర్యాటక శాఖ, వాలంటీర్ యాత్ర సంయుక్తంగా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇప్పటివరకు విశాఖ సర్క్యూట్ లో 80, కోనసీమ సర్క్యూట్ లో 30 మొత్తంగా 11 వీడియోలు రూపొందించగా 9 మిలియన్లకు పైగా ప్రజలు వీటిని వీక్షించడం విశేషం. ఈ క్రమంలో వచ్చిన రెస్పాన్స్ ను చూసి రాబోయే రోజుల్లో మరిన్ని అద్భుత ప్రదేశాలను ఈ తరహాలోనే ప్రమోట్ చేయనున్నారు. ఈ పర్యాటక విశేషాలను ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ అధికారిక సోషల్ మీడియా పేజీల్లో వీక్షించవచ్చని పర్యాటక శాఖ అధికారులు తెలిపారు.

## మార్చి 31 నాటికి దేశంలో నక్సలిజం అంతం: అమిత్ షా

(మొదటి పేజీ తరువాయి)

నక్సలిజానికి కారణమన్న వాదనను పూర్తిగా ఖండించారు. ఇది కేవలం శాంతిభద్రతల సమస్య కాదని, రాజ్యాంగబద్ధమైన ఆలోచనలను తిరస్కరించి హింసనే మార్గంగా ఎంచుకునే సిద్ధాంతం వల్లే నక్సలిజం పుట్టిందని విమర్శించారు. అభివృద్ధి, అసమానతల వల్లే ఈ ఉద్యమం పుట్టిందన్న వాదన ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని, అది చాలా ప్రమాదకరమని హెచ్చరించారు.

బస్తర్‌లో నక్సలిజం వేగంగా పెరిగిన 1980ల కాలంలో దేశంలో అంతకంటే వెనుకబడిన ఎన్నో గ్రామాలున్నాయని, అయినా అక్కడ నక్సలిజం వేళ్లూనుకోలేదని తెలిపారు. సైద్ధాంతిక కూటములే దీనికి కారణమని పేర్కొన్నారు.

తాము మావోయిస్టులపై తుపాకులు పేల్చాలని అనుకోవడం లేదని, లొంగిపోయిన వారికి "రెడ్ కార్పెట్" స్వాగతం పలుకుతామని మరోసారి స్పష్టం చేశారు. ఆయుధాలు వీడి ప్రధాన స్రవంతిలోకి రావాలని ఆయన కోరారు. నక్సలిజం అంతానికి ప్రభుత్వం అన్ని కోణాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని, ఈ పోరాటంలో విజయం ఖాయమని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు.

## భారతదేశంలో నివసించే ప్రతిఒక్కరూ హిందువే

(మొదటి పేజీ తరువాయి)

భారతదేశంలో నాలుగు రకాల హిందువులు ఉన్నారని అన్నారు. మొదటిరకంలో మేం హిందువులం అని గర్వంగా చెప్పండని ప్రకటించేవారు, రెండో రకంలో మేం హిందువులం అయితే గర్వపడడానికి ఏం ఉంది అని అడిగేవాళ్లు, మూడోరకంలో మృదువుగా ఉండేవాళ్లు.. వీళ్లు అడిగితేనే హిందువులం అని చెబుతారు.

నాలుగోరకం వాళ్లు హిందువులం అని మర్చిపోయనవాళ్లు లేదా మర్చిపోయేలా చేయబడ్డ వాళ్లు అని అన్నారు. ఇంకా ఎక్కువ మందిని తాము హిందువులం అని మర్చిపోయేలా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. హిందుత్వాన్ని స్వీకరించాలంటే తమ విశ్వాసం, భాష, మతపరమైన ఆచారాలను వదులుకోవాల్సిన అవసరం లేదన్నారు. హిందుత్వం మీ భద్రతకు హామీ ఇస్తుందన్నారు. ఒక వ్యక్తి విశ్వాసం, ఆహారపు అలవాట్లు మరియు భాష బిన్నంగా ఉండొచ్చని కానీ మనమంతా ఒకే సమాజం, ఒకే సంస్కృతి, ఒకే దేశం అని అన్నారు. దీన్నే హిందుత్వం అని పిలుస్తామని, దీన్నే భారతీయత అని పిలవచ్చున్నారు.

## భక్తుని మృతి ఘటనలో వైద్యుల నిర్లక్ష్యంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

- **సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్**

**బ్రహ్మంగారిమఠం (జర్నలిస్ట్ ఫైల్ ):** బ్రహ్మంగారి మఠం లో స్వామివారి దర్శనార్థం కాణిపాకం నుండి వచ్చిన భక్తుడు వైద్యుల నిర్లక్ష్యం కారణంగా మృతి చెందాడు అనే ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం మధ్యాహ్నం వారు స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఆదివారం బ్రహ్మంగారి మఠంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామివారి దర్శనార్థం కాణిపాకం నుండి వచ్చిన భక్తుడు స్పృహతప్పి పడిపోవడంతో వెంటనే కుటుంబ సభ్యులు బాధితుడిని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లగా అక్కడ వైద్యులు కానీ సిబ్బంది కానీ ఎవరు అందుబాటులో లేకపోవడంతో బాధితుడిని మైదుకూరుకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందడం చాలా బాధాకరం అని వారు అన్నారు. భక్తుడు మృతి ఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్య సిబ్బంది విధులకు హాజరు కాని సిబ్బంది పై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. నిత్యం భక్తులు మండల కేంద్రానికి వస్తారని అలాంటి భక్తుల వైద్య సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని వారు డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ జిల్లా వైద్యశాఖ అధికారులు వెంటనే స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు.

# ఏపీ ఎన్జీజీఓ ఎన్నికలు ఏకగ్రీవం





**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్):** లక్షలాది మంది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమాన్ని లక్ష్యంగా 75 సంవత్సరాల క్రితం స్థాపితమైన ఏపీ ఎన్జీజీఓ సంఘం రాష్ట్ర స్థాయి ఎన్నికలు ఏకగ్రీవంగా ముగిశాయి. మూడు సంవత్సరాల కాలపరిమితితో నిర్వహించిన ఈ ఎన్నికల్లో ప్రస్తుత అధ్యక్షుడు అలపర్తి విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డీవీ రమణలకు జిల్లా సంఘాలు మరోసారి పట్టం కట్టాయి. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కార్యవర్గాలు సమావేశమై గత రెండేళ్ల పనితీరును ప్రాతిపదికగా తీసుకొని వీరిద్దరినీ తిరిగి ఎన్నుకోవాలని ముందుగానే తీర్మానాలు చేయడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.

నూతన కార్యవర్గంలో రాష్ట్ర అధ్యక్షుడిగా అలపర్తి విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శిగా డీవీ రమణ బాధ్యతలు చేపట్టారు. వీరితో పాటు వి. దస్తగిరి రెడ్డి సహా మరో ఐదుగురు సహాధ్యక్షులుగా, ఎస్. రాజశేఖర్ సహా రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన 12 మంది ఉపాధ్యక్షులుగా ఎంపికయ్యారు. కార్యనిర్వాహక కార్యదర్శిగా కె. జగదీశ్వరరావు, ప్రచార కార్యదర్శిగా బి. జానకితో పాటు మరో నలుగురికి కార్యవర్గంలో స్థానం కల్పించారు. మహిళల విభాగానికి కార్యదర్శిగా ఎం. సరస్వతి, కోశాధికారిగా ఎన్. భారతి ప్రసాద్‌ను నియమించారు.

**భారీ ర్యాలీతో నామినేషన్లు :** ఎన్నికల సందర్భంగా అలపర్తి విద్యాసాగర్, డీవీ రమణల నామినేషన్ కార్యక్రమం ఉద్యోగుల ఉత్సాహోత్సాహాల నడుమ జరిగింది. విజయవాడ పాత బస్టాండ్ ప్రాంగణం నుంచి గాంధీనగర్లోని ఏపీ ఎన్జీఓ రాష్ట్ర కార్యాలయం వరకు కిలోమీటర్ పొడవున సాగిన భారీ ర్యాలీ ఆకట్టుకుంది. రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి వివిధ శాఖలకు చెందిన వేలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొని సంఘానికి తమ సంఘీభావాన్ని చాటారు.

**జింఖానా గ్రౌండ్స్‌లో ప్రమాణ స్వీకారం :** ఎన్నికల అనంతరం విజయవాడ గాంధీనగర్ జింఖానా గ్రౌండ్స్‌లో అత్యంత వైభవంగా ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ఈ సందర్భంగా విద్యాసాగర్, రమణలు మాట్లాడుతూ, గత రెండేళ్లుగా ఉద్యోగులకు చట్టబద్ధంగా దక్కాల్సిన ప్రయోజనాలను సాధించేందుకు నిరంతరం కృషి చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వ పాలనా కాలంలో పేరుకుపోయిన ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వంతో దశలవారీగా చర్చలు జరిపిన ఫలితంగా 50 శాతం బకాయిలు ఉద్యోగులు పొందగలిగారని వెల్లడించారు.

ఆరోగ్య సేవల విషయంలో ప్రభుత్వం నియమించిన కమిటీలో ఉద్యోగ సంఘాలకు కీలక పాత్ర లభించడం హర్షణీయమని, త్వరలో ఆ సమస్యకు కూడా పరిష్కారం లభిస్తుందని చెప్పారు. వైద్య, ఆరోగ్య శాఖలో ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ప్రధాన సమస్యలను పరిష్కరించామని పేర్కొన్నారు.

ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు, అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ వెనకడుగు వేయలేదని, ఉద్యోగులకు అత్యంత కీలకమైన 12వ వేతన సవరణ సంఘం ఏర్పాటులో కూడా కీలక పాత్ర పోషిస్తామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో మరింత నిబద్ధతతో ఉద్యోగుల సంక్షేమానికి మేలు చేసే కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఎన్నికలకు ముందు భారీ ఊరేగింపుగా వెళ్లి నామినేషన్లు దాఖలు చేసిన ఉద్యోగులు, అనంతరం జరిగిన సభలో పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘ ఐక్యతను మరోసారి చాటుకున్నారు.

# కాంగ్రెస్ విమర్శలు రాజకీయ నిరాశే మోడీ నేతృత్వంలో భారత్ గ్లోబల్ శక్తి

- **ఆంధ్రప్రదేశ్ బీజేపీ**



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** భారత ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా విస్తృత వ్యాపార అవకాశాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం అమెరికాతో ఇటీవల కుదుర్చుకున్న గ్రేట్ డీల్‌పై కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేస్తోందని, ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ఎపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వ్యాఖ్యలు చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ బీజేపీ మండిపడింది.

కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చేసిన వ్యాఖ్యలపై బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ తీవ్రంగా స్పందించారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో భారత్ ప్రపంచంలో విశ్వసనీయ దేశంగా ఎదుగుతుంటే, ఆ విజయాలను జీర్ణించుకోలేక కాంగ్రెస్ నేతలు అబద్ధపు ప్రచారానికి దిగుతున్నారని ఆయన అన్నారు.

ప్రధాని మోడీ దేశ గౌరవాన్ని ప్రపంచ వేదికలపై నిలబెడుతుంటే, కాంగ్రెస్ మాత్రం విదేశీ శక్తులకు తలవంచిన తన మురికి చరిత్రను మరిచి మాట్లాడుతోందని మండిపడ్డారు. దేశ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తూ మోడీ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని స్పష్టం చేశారు.

అమెరికాతో జరిగిన ఒప్పందం భారత ఆర్థిక వ్యవస్థకు మేలు చేసే వ్యూహాత్మక నిర్ణయమని వల్లూరు జయప్రకాష్ నారాయణ తెలిపారు. ఇది దేశానికి వ్యతిరేకం కాదని, భారత ఉత్పత్తులకు ప్రపంచ మార్కెట్లలో కొత్త దారులు తెరుస్తుందని చెప్పారు. యువతకు ఉద్యోగావకాశాలు, పరిశ్రమలకు పెట్టుబడులు ఆకర్షించేలా ఈ ఒప్పందం రూపుదిద్దుకుందని పేర్కొన్నారు.

కాంగ్రెస్ పాలనలో విదేశీ శక్తుల ముందు తలవంచిన చరిత్ర దేశానికి తెలుసని, నేడు మాత్రం మోడీ ప్రభుత్వం "దేశప్రయోజనమే ప్రధానం" అనే సిద్ధాంతంతో ముందుకు సాగుతోందని ఆయన అన్నారు.

సుంకాలపై చేసిన ఆరోపణలు సత్యదూరమని, భారత ఎగుమతిదారులకు లాభపడేలా అవసరమైన సర్దుబాట్లు జరుగుతున్నాయని బీజేపీ తెలిపింది. దేశీయ పరిశ్రమలను కాపాడుతూ, గ్లోబల్ పోటీలో భారత్‌ను ముందుకు తీసుకెళ్లడమే ఈ విధానాల లక్ష్యమని స్పష్టం చేశారు. "సరెండర్" అన్న మాట మోడీకి వర్తించదని, "నామ్ నరేందర్.. కామ్ సరెండర్" వంటి వ్యాఖ్యలు కాంగ్రెస్ నిరాశకు నిదర్శనమని అన్నారు. వాస్తవానికి 'నామ్ నరేందర్.. కామ్ డెవలప్‌మెంట్' అన్నది దేశ ప్రజల భావనని, దేశ భద్రత, ఆర్థిక స్వావలంబన విషయంలో ఆయన రాజీ పడని నాయకుడని మోడీని ప్రశంసించారు. దేశ భవిష్యత్తును బలపరిచే నిర్ణయాలను ప్రజలు గుర్తిస్తున్నారని, రాజకీయ లబ్ధి కోసం చేస్తున్న కాంగ్రెస్ నిరాధార ఆరోపణలను ప్రజలు తిరస్కరిస్తారని, దేశ అభివృద్ధిని అడ్డుకునే శక్తులుగా కాంగ్రెస్‌ను ప్రజలు గుర్తిస్తున్నారని వల్లూరు జయప్రకాష్ నారాయణ ఉద్ఘాటించారు.

## తిట్టారని దాడి చేయడం సరికాదు




- **రిటైర్డ్ ఐపీఎస్ ఎ.బి. వెంకటేశ్వరరావు**

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):** దుర్భాషలాడటాన్ని హింసగా పరిగణించరాదని, తిట్టుకు సమాధానం దాడి చేయడం కాదని, తిట్టిన వాళ్ళ ఇళ్లపై దాడులకు ఎగబడటం అప్రజాస్వామ్యమని విశ్రాంత డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ర్యాంక్ అధికారి ఎ.బి. వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఈనెల 8వ తేదీన గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో రాజకీయ ఘర్షణలు – రాష్ట్రంపై ప్రతికూల ప్రభావం అనే అంశంపై జరిగిన ముఖాముఖి కార్యక్రమానికి జన చైతన్య వేదిక అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. ప్రధాన వక్తగా హాజరైన ఎ.బి. వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ ఉన్నత స్థానాల్లో ఉన్నవాళ్లు నోరు పారేసుకోవడం నాడు కెసిఆర్ తో మొదలై నేటికీ కొనసాగుతుందని గుర్తు చేశారు. నేడు రాష్ట్రంలో గల అప్పుల భారం, విద్యుత్ కుంభకోణాలు ఫీజు రీయింబర్స్‌మెంట్, ఎన్టీఆర్ వైద్య సేవ బకాయిలు, అసంపూర్తిగా నీటిపారుదల ప్రాజెక్టుల లాంటి ప్రధాన సమస్యల నుండి ప్రజలను ప్రక్కదోవ పట్టించడానికి దాడులు, లడ్డు చుట్టూ రాజకీయాలను నడుపుతున్నారని వివరించారు. గతంలో సమర్ధవంతంగా పనిచేసిన పోలీస్ యంత్రాంగం నేడు అధికార పార్టీ నేతల కబంధ హస్తాలలో చిక్కుకుని ఆ ప్రభావాన్ని కోల్పోతుందన్నారు. సమ్మిళత రాజకీయాలకు బదులు అస్తిత్వ రాజకీయాలతో ప్రజలను కుల, మత, ప్రాంతాల వారీగా చీలుస్తూ రాజకీయాలను నడపడం సమాజానికి మంచిది కాదన్నారు. వివిధ భావజాలాల మధ్య చర్చోప చర్చలు జరుగుతూ ప్రజలను జాగృతులను చేస్తూ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గాలను అందించే బాధ్యత బుద్ధి జీవులు తీసుకోవాలని కోరారు. దామాషా ఎన్నికల పద్ధతి ద్వారా అన్ని వర్గాల ప్రజలకు చట్ట సభల్లో చోటు లభిస్తుందని, పార్టీల సిద్ధాంతాల ఆధారంగా డబ్బు, మద్యం లాంటి ప్రలోభాలకు భిన్నంగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకొనే అవకాశం వస్తుందన్నారు. ప్రజాహితం కోరే భావసారూప్యత గల వ్యక్తులు, పౌర సంస్థలతో చర్చించి, మూడో ప్రత్యామ్నాయ ఆవిర్భావానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. జన చైతన్య వేదిక అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ నేడు గుంటూరు, ఇబ్రహీంపట్నం లలో ప్రతిపక్ష నేతల ఇళ్లపై పోలీసుల సమ క్షంలోనే దాడులు చేయడం, ఆధునిక సమాజంలో అనాగరిక చర్యగా పేర్కొన్నారు. కోటి జనాభా లోపు ఉన్న సింగపూర్, నార్వే, స్వీడన్, డెన్మార్క్, ఫిన్లాండ్ లాంటి దేశాలలో సమాజాలు శాంతియుతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా ఉండటం వలనే గణనీయంగా అభివృద్ధి చెందాయని, ఆంధ్రప్రదేశ్ లో నేడు ఉన్న ఘర్షణ పూరిత వాతావరణం పెట్టుబడులు రాకకు అడ్డంకిగా మారే ప్రమాదం ఉందన్నారు. నేటి ప్రధాన పార్టీల నేతలు సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై అధ్యయనం చేయకుండా కేవలం ధన బలంతో రాజకీయాలు చేస్తున్నారని, భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యుల సగటు ఆస్తులు 65 కోట్లకు చేరాయని, 94 శాతం మంది కోటేశ్వరులే శాసనసభ్యులుగా కొనసాగుతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్లో 80 శాతం మంది శాసనసభ్యులు క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్నారని, ఇలాంటి వారే దాడులను ప్రోత్సహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్ ప్రసంగిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల దావోస్ వెళ్లి లక్షలాది కోట్ల రూపాయలు పెట్టుబడులను ఆహ్వానించగా, గుంటూరు, ఇబ్రహీంపట్నం లోని వేలాది మంది తెలుగుదేశం కార్యకర్తలు కర్రలు, పెట్రోల్ బాంబులతో స్వైర విహారం చేసి, భయానక వాతావరణన్ని సృష్టించి, పెట్టుబడుల రాకకు ప్రతి బంధకంగా మారారన్నారు. జన చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. ధనుంజయ రెడ్డి ప్రసంగిస్తూ ఆహార పదార్థాల కల్తీ లో దక్షిణాది రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో ఉందని, వీటితోపాటు విత్తనాలు, క్రిమి సంహారక మందులలో కల్తీ పెరిగి రైతన్నలు తీవ్రంగా నష్టపోతున్నారని, కల్తీ మద్యంతో పేద ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని ఈ నేపథ్యంలో వీటిపై దృష్టి సాధించకుండా గత నెల రోజులుగా లడ్డు చుట్టూనే రాజకీయాలు కొనసాగడం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ డా॥ ముప్పాళ్ళ ప్రసాద్, వ్యవసాయ శాస్త్రవేత్త ప్రొఫెసర్ ఎన్. వేణుగోపాలరావు, బీసీ జన మహాసభ అధ్యక్షులు ఉగ్గం సాంబశివరావు, విశ్రాంత అడిషనల్ ఎస్పీ కేవీ చలపతిరావు, రైతు ఉద్యమ నేత జొన్నలగడ్డ రామారావు, విశ్రాంత ఆచార్యులు సూరం నారాయణరెడ్డి, రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓరుగంటి నారాయణ రెడ్డి, సామాజిక వేత్త కనపర్తి రాఘవరావు, కోవిడ్ ఫైటర్స్ నేత ముజీబ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# చిర్రావూరులో రెండు స్మశాన వాటికలలో అభివృద్ధి చేసిన పనులను ప్రారంభించిన నాయకులు

- **హిందూ, ముస్లీం స్మశాన వాటికలలో రూ. కోటి సొంత నిధులతో అభివృద్ధి పనులు చేయించిన మంత్రి నారా లోకేష్**
- **అత్యాధునిక వసతులతో స్మశాన వాటికలను అభివృద్ధి చేసినందుకు మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన చిర్రావూరు గ్రామ ప్రజలు**



**తాడేపల్లి (జర్నలిస్ట్ ఫైల్ ):** మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో తాడేపల్లి మండలం చిర్రావూరు గ్రామంలోని హిందూ, ముస్లీం స్మశాన వాటికలలో రూ. కోటి నిధులతో అత్యాధునికంగా అభివృద్ధి చేయించిన పనులను టీడీపీ నాయకులు ఆదివారం పున:ప్రారంభించారు. హిందూ, ముస్లీం స్మశాన వాటికలలో షెల్టర్, స్మశానం లోపల వరకు సీసీ రోడ్డు, నీటి సదుపాయం, సేద తీరడానికి సిమెంట్ బల్లలు, లైటింగ్, గోడలకు రంగులు, మరుగుదొడ్లు, రెండు దహన వాటికలను అన్ని హంగులతో నిర్మించారు. గ్రామంలో హిందూ, ముస్లీం స్మశాన వాటికను అభివృద్ధి చేయించినందుకు గ్రామ ప్రజలు మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి ఒక్కరు కూడా ఆధునికరించబడిన స్మశాన వాటికను చూసి ఆనందం వ్యక్తం చేశారు. చొరవ తీసుకొని సొంతనిధులు సమకూర్చిన మంత్రి నారా లోకేష్‌ను ప్రతి ఒక్కరూ ప్రశంసించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ ఎలక్షన్ లో ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గంలోని ప్రతి స్మశాన వాటికను సొంత నిధులతో అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. గతంలో ఎవరూ స్మశాన వాటికలను పట్టించుకోలేదన్నారు. ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను మంత్రి నారా లోకేష్ నెరవేరుస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని స్మశానవాటికలను సర్వసౌకర్యాలతో అభివృద్ధి చేయడమే మంత్రి నారా లోకేష్ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకి దేవి, ఎంపీపీ షేక్ జబీనా, ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ మహమ్మద్ ఇబ్రహీం కళ్ళం రాజశేఖర్ రెడ్డి, దాసరి కృష్ణ, కొమ్మారెడ్డి కిరణ్, కొల్లి శేషు, కృష్ణ వందన, కాసరగడ్డ శ్రీనివాస్, నల్లిబోయిన శ్రీనివాసరావు, మక్కపాటి ఏసు ప్రసాద్, మక్కపాటి నాని, దావులూరు అనిల్ కుమార్, కొంక ముసలయ్య, జెట్టి రవీంద్ర కుమార్, దేవ భక్తుని శ్రీనివాసరావు, పటాన్ జానీ ఖాన్, కొల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ మోడల్ స్కూల్స్ పీజీటీలకు జూనియర్ లెక్చరర్ క్యాడర్ పదోన్నతులు కల్పించాలి

- **శాసనమండలి సభ్యునికి వినతి పత్రం**




**కడప (జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్రంలోని ఏపీ మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్లకు జూనియర్ లెక్చరర్ (జేఎల్) క్యాడర్ స్థాయి పదోన్నతులు కల్పించాలని మోడల్ స్కూల్స్ ప్రోగ్రెసివ్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కోమటి రెడ్డి శివశంకర్ రెడ్డి డిమాండ్ చేశారు.

ఈ మేరకు పులివెందుల శాసనమండలి సభ్యుడు బి. రామగోపాల్ రెడ్డిని కడపలో కలిసి వినతి పత్రం అందజేసినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో మోడల్ స్కూల్స్ సమస్యలను శాసనమండలిలో ప్రస్తావించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని, అలాగే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి కూడా తీసుకెళ్లాలని కోరినట్లు చెప్పారు.

మోడల్ స్కూల్స్ సొసైటీని రద్దు చేసి, ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ రూపొందించాలని, మోడల్ స్కూల్స్‌లో విధి నిర్వహణలో మృతి చెందిన సుమారు 26 మంది రెగ్యులర్ సిబ్బంది కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అలాగే ప్రస్తుతం ఉన్న టీజీటీ హిందీ పోస్టును పీజీటీ హిందీ పోస్టుగా ఉన్నతీకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కే. నాగరాజు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి క్రీడల్లో మెరిసిన వికోట భవిత విద్యార్థులు

**వికోట, ఫిబ్రవరి 08 (జర్నలిస్ట్ ఫైల్)**

చిత్తూరు పట్టణంలో శనివారం జరిగిన జిల్లా స్థాయి ఆర్ట్స్ , కల్చర్ మీట్లో వీ కోట మండల భవిత కేంద్ర విద్యార్థులు ముందంజలో నిలిచారని నిర్వాహకులు తెలిపారు. ఒకరు ఆర్ట్ కు, మరో ఇద్దరు పిల్లల గ్రూప్ డాన్స్ లో పాల్గొన్నారని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ అందరితో సమానంగా అద్భుత ప్రదర్శన కనబరచి వైకల్యం శరీరానికి , మనసుకు కాదని వికోట భవిత విద్యార్థులు నిరూపించారని కొని యాడారు.ఇంతలా వారిని వెన్ను తట్టి ప్రోత్సహించిన శిక్షకులను అభినం దించారు. విద్యార్థులు మహమ్మద్ ఉజై ర్, ఆర్ తరుణ్, ఎస్ మోహన్ ప్రతిభను ఆర్ట్ మరియు కల్చర్ ప్రోగ్రామ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి అద్భుతమైన విజయాలను, అధికారుల మనసును గెలిచి ప్రశంసలు పొంది జిల్లా స్థాయిలో బహుమతులను గెలిచారని నిర్వాహకులు తెలిపారు. వీరిలో మహమ్మద్ ఉజైర్ ఐస్ క్రీం స్టిక్ ద్వారా బోటు హౌస్ ను నిర్మించి జిల్లా స్థాయిలో ఆర్ట్ లో మొదటి బహుమతి పొందినారన్నారు. తరుణ్ మరియు మోహన్ ఇద్దరు తమ డాన్స్ పెర్ఫార్మెన్స్ తో అందరినీ ఆచార్య పరచి జిల్లా స్థాయిలో రెండవ బహుమతి పొందారు. ఈ జిల్లా స్థాయి ఆర్ట్ అండ్ కల్చర్ ప్రోగ్రామ్ కు ఉపాధ్యాయులు నాగరాజు యం, పి అరుణోదయరాజ్ విద్యార్థులు అన్ని విభాగాలలో ప్రతిభను కనబరచాలని నిరంతరం ప్రోత్సహించారని తల్లిదండ్రులు అన్నారు.

## లయన్స్ క్లబ్ చే బేబికిట్ల పంపిణీ



**వికోట, ఫిబ్రవరి 08 (జర్నలిస్ట్ ఫైల్)**

మండల పరిధిలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న అంతర్జాతీయ సంస్థ లయన్స్ క్లబ్ తన దాతృత్వాన్ని చాటుకుంది. క్లబ్ సభ్యులచే నిరంతరాయంగా ప్రతినెల మొదటివారంలో జరిగే వికోట ప్రభుత్వ ఆసుపత్రిలోని మాతృమూర్తులకు బేబికిట్లు , అల్పాహారం,పాలు ,బ్రెడ్లు పంపిణీ చేసే సేవా కార్యక్రమం శనివారం ఉదయం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు డా ఏ కె తమీమ్ ఖాన్ మాట్లాడుతూ ఎందరో మహానుభావులకు జన్మనిచ్చే మాతృమూర్తులకు ప్రతినెలా సేవ చేయడం తమ అదృష్టమని, సమాజసేవలో ప్రతి ఒక్కరు అవసరమైన వారికి చేతనైన సాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఇంద్రేష్ యాదవ్, కోశాధికారి సయ్యద్ సాదత్, వైస్ ప్రెసిడెంట్ బి వి తుకారాం, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ రమేష్ బాబు, హరినాథ్ బాబు, తీర్థంకర్ , గజారామ్, ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల కంటి ఆరోగ్యానికి భరోసా

**ఉచితంగా కంటి పరీక్షలు, కళ్లద్దాల పంపిణీ**

**కార్యక్రమంలో పాల్గొన్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్**



**కొండపల్లి, ఫిబ్రవరి 08 (జర్నలిస్ట్ ఫైల్)**

ముఖ్యమంత్రి, విద్యాశాఖ, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వ, ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి కళ్లద్దాలు పంపిణీ చేస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అంధత్వ నివారణ సంఘం ద్వారా పాఠశాలల విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా జిల్లాలోని పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా, మొత్తం 3,325 మంది విద్యార్థుల్లో దృష్టిలోపాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ విద్యార్థులకు ఉచితంగా కళ్లద్దాలు అందించే కార్యక్రమంలో భాగంగా కొండపల్లి జెడ్పీ బాలికల పాఠశాలలో 65 మంది విద్యార్థులకు కలెక్టర్, శాసనసభ్యులు శనివారం కళ్లద్దాలు పంపిణీ చేశారు.

## నల్లమోతు శ్రీలేఖకు పి హెచ్ డి డిగ్రీ ప్రధానం

**ఆగిరిపల్లి, ఫిబ్రవరి 08 (జర్నలిస్ట్ ఫైల్)**




ఆగిరిపల్లి సమీపంలో ఉన్న ఎన్ఆర్ఐ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సాంఖ్యాక శాస్త్ర విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ గా సేవలందిస్తున్న నల్లమోతు శ్రీలేఖకు అన్నా మలై యూనివర్సిటీ, చెన్నై వారిచే పీ హెచ్ డి డిగ్రీ ప్రధానం చేయబడినది, అన్నామలై యూనివర్సిటీ సాంఖ్యాక శాస్త్రవేత్త విభాగాధిపతి ఆచార్యులు డాక్టర్, పి ఆర్ ముగమ్, పరిరక్షణలో ఫోర్ కాస్టింగ్ గోల్డ్ ప్రైసెస్ యూజింగ్ సమ్ సెలెక్టెడ్ టైం సిరీస్ మోడల్స్ అను అంశంపై పరిశోధన గావించారు. తన పరిశోధన కాలంలో నల్లమోతు శ్రీలేఖ 2 స్కోపస్ మరియు 1 వెబ్ ఆఫ్ సైన్స్ ఇండెక్సడ్ జర్నల్స్ ప్రచురించారు. ఎన్ఆర్ఐ కళాశాల చైర్మన్ డాక్టర్, ఆర్ వెంకట్రావు, సి ఈ ఓ ఎం,తేజ్ సాయి, ప్రిన్సిపల్ డాక్టర్, నాగ భాస్కర్ అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ జి, సాంబశివరావు, మాథమటిక్స్ విభాగాధిపతి డాక్టర్, బాబు ప్రసాద్ జి, అమర్ ఇతర విభాగాధిపతులు మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది తదితరులు డాక్టర్ నల్లమోతు శ్రీలేఖను అభినందించారు.

# ఏపీ ఎన్జీజీవో సంఘం విద్యాసాగర్ చరిత్రకారుడు

- ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ గా ప్రస్థానం ప్రారంభం
- విషయపరిజ్ఞానంతో జాతీయ స్థాయి నాయకుడిగా గుర్తింపు
- ఉద్యమాల నిర్వహణలో ప్రత్యేక శైలి
- ఉద్యోగుల మనోభావాలకు అనుగుణంగా కార్యాచరణ



**విజయవాడ, ఫిబ్రవరి 08 (జర్నలిస్ట్ ఫైల్)**

మూడున్నర దశాబ్దాల క్రితం ఎన్సీసీ విభాగంలో జూనియర్ అసిస్టెంట్గా ఉద్యోగ జీవితం ప్రారంభించిన ఒక సాధారణ వ్యక్తి, నేడు రాష్ట్రంలోని లక్షలాది ప్రభుత్వ ఉద్యోగులకు మార్గదర్శిగా నిలిచారు. ఏపీ ఎన్జీజీవో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అలపర్తి విద్యాసాగర్ సేవా భావం, విషయ పరిజ్ఞానం, ఉద్యమాత్మక నాయకత్వంతో సంఘ చరిత్రలో తనదైన ముద్ర వేశారు. గుంటూరు జిల్లా పొన్నూరులో జన్మించిన విద్యాసాగర్ సైన్స్లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి, హైదరాబాదు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పోస్ట్గ్రాడ్యుయేషన్ చేశారు. 1987లో ఎన్సీసీ విభాగంలో చిరుద్యోగిగా ప్రభుత్వ సేవలోకి అడుగుపెట్టారు. తొలి నుంచే ఆయనలోని నాయకత్వ లక్షణాలను గుర్తించిన అప్పటి ఎన్జీజీవో నాయకత్వం, సంఘ కార్యకలాపాల్లోకి ఆయనను ప్రోత్సహించింది. 1992లో విజయవాడ నగర ఎన్జీవో అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడిగా సంఘంలోకి ప్రవేశించిన విద్యాసాగర్, అనంతరం జిల్లాస్థాయిలో జాయింట్ సెక్రటరీగా రెండు పర్యాయాలు, జిల్లా కోశాధికారిగా రెండు పర్యాయాలు బాధ్యతలు నిర్వహించారు. 2005లో జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన ఆయన, 2008 నుంచి జిల్లా అధ్యక్షుడిగా, జిల్లా జేఏసీ చైర్మన్గా ఆరుసార్లు ఏకగ్రీవంగా ఎన్నికై విశేష గుర్తింపు పొందారు. విద్యాసాగర్ నాయకత్వంలో విజయవాడలో బహుళ అంతస్తుల ఆధునాతన ఎన్జీవో హోం నిర్మాణం జరిగింది. లిఫ్టులు, సెంట్రల్ ఎయిర్ కండిషన్ సమావేశ మందిరాలు, గెస్ట్ హౌస్లు వంటి సౌకర్యాలతో నిర్మితమైన ఈ భవంతి, ఆ కాలంలో రాష్ట్రంలోనే తొలి ఆధునిక సంఘ భవనంగా నిలిచింది. ఉద్యమాలకు నెలవైన విజయవాడను ఉద్యమాల కేరాఫ్ అడ్రస్గా మార్చడంలో విద్యాసాగర్ కీలక పాత్ర పోషించారు. సమైక్యాంధ్ర ఉద్యమంలో సంధానకర్తగా, వ్యూహకర్తగా రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి దిశానిర్దేశం చేశారు. ప్రసార మాధ్యమాల్లో జరిగిన చర్చా కార్యక్రమాల్లో తన విషయ పరిజ్ఞానంతో, వక్తృత్వంతో ఉద్యోగుల గొంతుకగా నిలిచారు. ప్రభుత్వం, ఉన్నతాధికారులతో విస్తృత సంబంధాలు కలిగిన విద్యాసాగర్, ఆ నెట్వర్క్ను ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సమర్థవంతంగా వినియోగించడంలో ప్రత్యేక శైలిని అవలంబించారు. ఏ అంశంపైనైనా అనర్గళంగా మాట్లాడగలగడం, సర్వీస్ విషయాల్లో లోతైన అవగాహన కలగడం ఆయనకు ఉన్న ప్రత్యేక లక్షణాలు. చలో విజయవాడ, బీఆర్టీఎస్ ఉద్యమాల్లో స్థల ఎంపిక నుంచి వ్యూహాల అమలు వరకు కీలక పాత్ర పోషించిన విద్యాసాగర్, ఉద్యమం విజయవంతానికి కేంద్ర బిందువుగా నిలిచారు. ప్రభుత్వ ఒత్తిడులు ఎదురైనా వెనక్కు తగ్గకుండా ఉద్యమాన్ని ముందుకు నడిపించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల్లో నిజాయితీ, నిబద్ధత కలిగిన నాయకుడిగా విద్యాసాగర్కు ప్రత్యేక గుర్తింపు ఉంది. తెలుగు, ఇంగ్లిష్, హిందీ భాషల్లో అనర్గళంగా ప్రసంగించగలగడం ఆయనకు ఉన్న మరో ప్రత్యేకత. ఏపీ ఎన్జీజీవో సంఘంలో ఏ సమస్య వచ్చినా 'ట్రబుల్ షూటర్'గా దశాబ్దాలుగా పేరుగాంచారు. ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ స్వర్ణోత్సవాలను విజయవాడలో ఐదు రోజుల పాటు ఘనంగా నిర్వహించడం, 19వ రాష్ట్ర మహాసభలను విజయవాడలో విజయవంతంగా నిర్వహించడం ఆయన నాయకత్వానికి నిదర్శనంగా నిలిచాయి. 2025 జనవరి 1న ఏపీ ఎన్జీజీవో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన విద్యాసాగర్, అదే సంవత్సరం జూన్ 1 నుంచి రాష్ట్ర అధ్యక్షుడిగా, ఏపీ జేఏసీ చైర్మన్గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రతి జిల్లా, తాలూకా పర్యటించి విస్తృత సమావేశాలు నిర్వహించి సంఘ ప్రతిష్టను పెంచారు. కొత్త జిల్లాల ఏర్పాటు, సభ్యత్వ నమోదు కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించి సంఘ సభ్యత్వాన్ని మూడు రెట్లు పైగా పెంచారు. విద్యాసాగర్ నాయకత్వంలో ప్రభుత్వంతో దశలవారీ చర్చలు జరిపి ఇప్పటివరకు రూ.15 వేల కోట్ల బకాయిల చెల్లింపు, ఒక డీఏ మంజూరు, మహిళా ఉద్యోగులకు చైల్డ్ కేర్ లీవ్, ఆర్టీసీ ఉద్యోగుల ప్రమోషన్లు వంటి కీలక అంశాలు సాధించారు. జీపీఎఫ్, ఏపీజీఎల్ఐ, మెడికల్ రీయింబర్స్మెంట్, సీపీఎస్ కంట్రిబ్యూషన్ వంటి సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న సమస్యలు వేగంగా పరిష్కారమయ్యాయి. లక్షలాది ప్రభుత్వ ఉద్యోగులకు సారథ్యం వహించే నాయకుడికి ఉండాల్సిన లక్షణాలన్నీ పుణికి పుచ్చుకున్న అలపర్తి విద్యాసాగర్, రెండవసారి ఏపీ ఎన్జీజీవో సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా నామినేషన్ దాఖలు చేసేందుకు ఆదివారం భారీ జనసందోహంతో ఊరేగింపుగా ఎన్నికల అధికారులను కలవనున్నారు.

# సహకార స్ఫూర్తితో కొండపల్లి బొమ్మకు సరికొత్త శోభ

- కళాకారులు ఐక్యంగా అడుగులు వేసి కళను కాపాడుకుందాం
- ఎక్స్పీరియన్స్ సెంటర్ కళా తేజస్సుకు సరైన వేదిక
- గ్రామీణ కళాత్మక ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కృషి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




**కొండపల్లి, ఫిబ్రవరి 08 (జర్నలిస్ట్ ఫైల్)**

కొండపల్లి బొమ్మల కళాకారుల జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దడంతో పాటు ఈ కళను తరతరాలకు వారసత్వ సంపదగా అందించేందుకు కృషిచేస్తున్నామని.. ఇదేవిధంగా కళాకారులు కూడా సహకార స్ఫూర్తితో ఐక్యంగా అడుగులు వేసి కళను మరింత విశ్వవ్యాప్తం చేయడంలో భాగస్వాములు కావాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. కలెక్టర్ డా. జి.లక్ష్మీశ శనివారం కొండపల్లి ఎక్స్పీరియన్స్ సెంటర్లో హస్తకళాకారుల సహకార సంఘాల ప్రతినిధులతో సమావేశమయ్యారు. శతాబ్దాల చారిత్రక ఔన్నత్యమున్న కొండపల్లి బొమ్మకు మరింత ప్రాచుర్యం తెచ్చేందుకు చేయీచేయీ కలపాల్సిన అవసరముందని.. కళాకారులు ఐక్యంగా ముందడుగు వేస్తే కళకు మరింత వైభవం వస్తుందని పేర్కొన్నారు. ఇందుకు కళాకారులు ముందుకొచ్చారు. ప్రభుత్వ కృషిని సద్వినియోగం చేసుకుంటూ కళకు కొత్త జీవం తెస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగానికి అత్యంత ప్రాధాన్యమిస్తోందని, ప్రభుత్వ కృషిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొండపల్లి బొమ్మలు కేవలం కళాకృతులు మాత్రమే కాదని.. మన ఘన సాంస్కృతిక వారసత్వ సంపదకు ప్రతీకలని, సామూహిక శక్తితో ఆర్థిక స్థిరత్వం తద్వారా కళ వైభవ వ్యాప్తి విస్తృతమవుతుందన్నారు. కొత్త డిజైన్లకు సంబంధించి కూడా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంతో పాటు దేశ, విదేశాలలో ప్రత్యేక గుర్తింపు పొందిన కొండపల్లి బొమ్మల ఔన్నత్యాన్ని నేటి తరానికి చాటిచెప్పేలా, భవిష్యత్తు తరాలకు వారసత్వ సంపదగా అందించేందుకు ఏర్పాటు చేసిన ఎక్స్పీరియన్స్ సెంటర్ అభివృద్ధితో పాటు కొండపల్లిని ఒక మోడల్ గ్రామీణ సృజనాత్మక ఆర్థిక కేంద్రంగా మార్చడానికి చొరవచూపుతున్నామన్నారు. కొత్త ఆవిష్కరణలు, మౌలిక సదుపాయాల కల్పన, బ్రాండింగ్, ఎస్హెచ్జీ వ్యవస్థాపకత వంటి వాటికి ఉపయోగపడుతుందని, గ్రామీణ కళాత్మక ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. సమావేశంలో జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప, కొండపల్లి బొమ్మల కళాకారుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పిఠాపురంలో 98వ జ్ఞాన చైతన్య వార్షిక మహాసభలు

- ఫిబ్రవరి 9 నుంచి 11 వరకు ఘనంగా నిర్వహణ






**పిఠాపురం, ఫిబ్రవరి 08 (జర్నలిస్ట్ ఫైల్)**

పిఠాపురంలోని శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠంలో ఫిబ్రవరి 9, 10, 11 తేదీలలో 98వ జ్ఞాన చైతన్య వార్షిక మహాసభలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు తెలిపారు. శనివారం పిఠాపురం రైల్వే ఫ్లైఓవర్ సమీపంలోని పీఠం నూతన ఆశ్రమ ప్రాంగణంలో, పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా అధ్యక్షతన నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా మాట్లాడుతూ, ఆధ్యాత్మిక జ్ఞాన దృష్టితో సృష్టిని, సమాజాన్ని దర్శించినప్పుడే మానవ జన్మకు పరిపూర్ణత లభిస్తుందన్నారు. కాలాన్ని సద్వినియోగం చేసుకొని ఆధ్యాత్మిక భావనతో మహాసభల్లో పాల్గొని ఫలాలు, ఫలితాలు పొందాలని భక్తులకు పిలుపునిచ్చారు. జాతి, కుల, మత, లింగ, ఆర్థిక, వయో భేదాలకు అతీతంగా అర్ష--సూఫీ సిద్ధాంత స్ఫూర్తితో సర్వమత సమ్మతమైన ఈశ్వర ఏకత్వ తత్వాన్ని ప్రతిపాదించే తాత్విక జ్ఞానం ఈ జ్ఞాన చైతన్య మహాసభల్లో ఉపదేశించబడుతుందని ఆయన తెలిపారు. అనంతరం కన్వీనర్ పేరూరి సూరిబాబు మాట్లాడుతూ, 1472 సంవత్సరంలో స్థాపితమైన శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం 554 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన మతాతీత ఆధునిక మానవతా దేవాలయంగా వెలుగొందుతోందన్నారు. ఈ మహాసభలు ఫిబ్రవరి 9, 10, 11 తేదీలలో పిఠాపురం రైల్వే ఫ్లైఓవర్ సమీపంలోని నూతన ఆశ్రమ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశ, విదేశాల నుంచి సుమారు 50 వేల మంది భక్తులు, సభ్యులు ఈ మహాసభలకు హాజరవుతారని అంచనా వేశారు. పీఠం విశిష్టతను తెలియజేసేలా 36 స్టాళ్లు ఏర్పాటు చేసినట్లు, సుమారు 900 మంది వాలంటీర్లు సేవలందించనున్నట్లు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం నూతన ఆశ్రమం నుంచి పూర్వ ఆశ్రమానికి, పూర్వ ఆశ్రమం నుంచి నూతన ఆశ్రమానికి ఉచిత బస్సు, ఆటో సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. వృద్ధులు, వికలాంగుల కోసం వీల్చైర్ సౌకర్యం కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సభలకు హాజరయ్యే వారందరికీ ఉచిత భోజనం, ఉచిత హోమియోపతి, అల్లోపతి వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ మహాసభలకు జిల్లా అధికారులు, విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్లు, సాహితీవేత్తలు, రాజకీయ ప్రముఖులు, పుర ప్రముఖులు హాజరుకానున్నట్లు తెలిపారు. ప్రతి రోజు ఉదయం 9 గంటలకు జ్యోతి ప్రజ్వలన అనంతరం విశ్వ ప్రార్థనతో సభలు ప్రారంభమవుతాయని చెప్పారు. మధ్యాహ్నం 3.30 గంటలకు మహా మంత్రం పొందాలనుకునే అభిలాషులకు పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా మహా మంత్రోపదేశం చేస్తారని తెలిపారు. ఫిబ్రవరి 9, 10 తేదీలలో సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు తాత్విక యువ వికాస్ కార్యక్రమాలు, సాయంత్రం 6 నుంచి రాత్రి 8 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ పాత్రికేయుల సమావేశంలో సీనియర్ పాత్రికేయులు మధుసూదనరావు, అశోక్, పీఠం మీడియా కన్వీనర్ ఆకుల రవితేజ, సెంట్రల్ కమిటీ సభ్యులు ఏవీవీ సత్యనారాయణ, ఎన్టీవీ వర్మ, డాక్టర్ పింగళి ఆనందకుమార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపుల ద్వారా అందుబాటులో గోధుమ పిండి : మంత్రి నాదెండ్ల



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):** రేషన్ షాపుల ద్వారా సరఫరా చేసే వస్తువుల నాణ్యత పట్ల అధికారులు ఎప్పటి కప్పుడు పర్యవేక్షించాలని రేషన్ షాపుల ద్వారా గోధుమ పిండి పంపిణి ప్రారంభించిన సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు

స్థానిక నందులపేట 3వ, వార్డు పరిదిలోని ఎన్వీఆర్ కాలనీలోని రేషన్ షాపులో ఆదివారం మంత్రి నాదెండ్ల మనోహర్ రేషన్ కార్డ్ పై, గోధుమ పిండి పంపిణి ప్రారంభించారు. కిలో 20 రూపాయలకే చెక్కి గోధుమ పిండిని తెల్లరేషన్ కార్డుదారులకు అందజేశారు. ఈసందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతు ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా అర్హులైన కార్డు దారులకు, నాణ్యమైన నిత్యావసర వస్తువులు ప్రజలకు అందించే విషయంలో, అధికారులు, డీలర్లు సమన్వయంతో మెరుగైన సేవలు అందించాలన్నారు. సరుకుల నాణ్యత విషయంలో శ్రద్ధ వహించాలన్నారు. ఈకార్యక్రమంలో మండల తహశీల్దార్ కెవి. గోపాలకృష్ణ, మున్సిపల్ కమీషనర్ జె. రామ అప్పలనాయుడు, పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి పద్మ, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## పి.జి.ఆర్.ఎస్, రెవెన్యూ క్లినిక్‌లను ప్రజలు ఉపయోగించుకోవాలి



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి. జి. ఆర్. ఎస్), రెవెన్యూ క్లినిక్ లను ప్రజలు ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా తెలిపారు. ప్రతి సోమవారం పి. జి. ఆర్. ఎస్, రెవెన్యూ క్లినిక్ లను ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరం ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రెవెన్యూ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందించేందుకు జిల్లా స్థాయి రెవెన్యూ క్లినిక్స్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చెప్పారు. రెవిన్యూ క్లినిక్ లలో జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లు, గుంటూరు, తెనాలి రెవిన్యూ డివిజనల్ అధికారులు గ్రామ స్థాయి రికార్డులతో హాజరు అవుతారని తెలిపారు. మండలాల వారీగా కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. రెవెన్యూ క్లినిక్స్ ఏర్పాటు చేసి, ప్రజల నుంచి అర్జీలను నేరుగా స్వీకరించి నమోదు చేయడంతో పాటు, సమస్యల స్వరూపాన్ని బట్టి అక్కడికక్కడే పరిష్కార చర్యలు చేపడతామని తెలిపారు. అప్పటికప్పుడే పరిష్కారం చేయలేని సమస్యలను వారం రోజులలో పరిష్కారం చేయుటకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను డివిజనల్, మండల రెవిన్యూ అధికారులు సమర్పిస్తామని వివరించారు. రెవెన్యూ క్లినిక్ కు నాలుగు కౌంటర్ లు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చెప్పారు.

**మీకోసం వెబ్ సైట్ లో అర్జీలు సమర్పించవచ్చు**

ప్రజలు తమ సమస్యలను మీకోసం వెబ్ సైట్ లోను అర్జీలు సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ చెప్పారు. అర్జీల వివరాలు (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో నమోదు చేసుకోవచ్చని చెప్పారు. పి. జి. ఆర్. ఎస్ ను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. పి. జి. ఆర్. ఎస్ లో సమర్పించిన అర్జీల స్థితిని 1100 టోల్ ఫ్రీ ఫోన్ నంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. అర్జీలను మీకోసం వెబ్ సైట్ లోను సమర్పించవచ్చని చెప్పారు.

## యాదవులందరు చైతన్యం కలిగి ఉండాలి



**వినుకొండ(జర్నలిస్ట్ ఫైల్ ):** వినుకొండ వెల్లటూరు రోడ్డు నందు గల శ్రీకృష్ణ సంతాన వేణుగోపాలస్వామి దేవస్థానం నందు ఈరోజు వినుకొండ నియోజకవర్గం అఖిలభారత యాదవ మహాసభ నిర్వహించారు ఈ కార్యక్రమానికి పల్నాడు జిల్లా అధ్యక్షులు బొంబోతుల శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవులందరూ ఐక్యత విద్య రాజకీయంగా చైతన్యవంతులు అవ్వాలని పిలుపునిచ్చారు అలానే ఈ సందర్భంగా వినుకొండ నియోజకవర్గ అధ్యక్షునిగా ఓటేల శ్రీనివాస్ యాదవ్ ను ప్రధాన కార్యదర్శిగా చీరపు ఏడుకొండలు బిఎస్ఎన్ఎల్ కొండలు ఉపాధ్యక్షులుగా పందిళ్ళ బాల వెంకటేశ్వర్లు అలానే యాదవులందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది జిల్లా అధ్యక్షులు బొంబోతుల శ్రీను యాదవ్ మాట్లాడుతూ మండల కమిటీలు గ్రామ కమిటీలు త్వరలో అన్ని కమిటీలు ప్రకటిస్తామని గ్రామ గ్రామాన యాదవులను చైతన్యం చేయటం తన లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ యువజన అధ్యక్షుడు ఆల అనంత రామయ్య యాదవ్ ఎస్ వెంకట్ యాదవ్ వినుకొండ నియోజకవర్గ నాయకులు యార్డ్ చైర్మన్ తలారి ఆంజనేయులు భత్తుల గోవిందయ్య భత్తుల గోవిందరాజులు కన్నెబోయిన వెంకటేశ్వర్లు బైలడుగు రామయ్య మహిళా జన వీరయ్య వెల్లటూరు సర్పంచ్ పెసల వెంకటనారాయణ వినుకొండ నియోజకవర్గ టిడిపి అధ్యక్షులు కాటం కోటేశ్వరరావు గోరంట్ల యోగయ్య దొడ్డ కొండలు ఏనుగుపాలెం ఎంపీటీసీ గుమ్మ కొండలు దూళ్ల నాగరాజు గోరంట్ల ఆంజనేయులు కిష్టం కొండలు చవాలా పాపారావు యాదవ్ బత్తుల శ్రీనివాస్ యాదవ్ తెల్ల మేకల పోలురాజు బత్తుల నాగబ్రహ్మం బత్తుల సుబ్బారావు కిష్టం కొండలు జెట్టి శ్రీహరి పొలం నరసింహారావు రాజశేఖర్ కామసాని నాగేంద్రబాబు పొలం శివప్రసాద్ గుమ్మా గోవింద్ గణేష్ పిన్నబోయిన రమణయ్య అలా బలరాం తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## గురుకులలో ప్రవేశానికి దరఖాస్తులు

**వినుకొండ ( జర్నలిస్ట్ ఫైల్ ):** ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ డా. బి. ఆర్. అంబేద్కర్ గురుకుల విద్యాలయ ల్లో 2026-27 విద్యసంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వినుకొండ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ వెంకటమ్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురుకుల పాఠశాలలో 5వ తరగతి, జూనియర్ ఇంటర్ ప్రవేశం కొరకు బాలురు, బాలికలు ఈ నెల 19వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా కోరారు.

# క్వాంటమ్ వ్యాలీతో సాంకేతిక విప్లవం

- అమరావతికి ప్రపంచ స్థాయి గుర్తింపు
- యువత భవితకు క్వాంటమ్ వ్యాలీ దిక్సూచి
- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి మరో కీలక గుర్తింపును సాధించే దిశగా ముందుకెళ్తోందని, క్వాంటన్ వ్యాలీ సాంకేతిక విప్లవానికి నాంది పలకబోతోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. అమరావతిలో ఏర్పాటు చేసిన క్వాంటమ్ వ్యాలీపై ఆదివారం ఎమ్మెల్యే నసీర్ ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ప్రపంచ స్థాయి సాంకేతిక పరిశోధనలకు కేంద్రంగా రూపొందుతున్న క్వాంటం వ్యాలీ దేశంలోనే కాదు, అంతర్జాతీయంగా కూడా కీలక ఆకర్షణగా మారుతోందన్నారు. క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్, క్వాంటమ్ సెన్సింగ్ వంటి అత్యాధునిక రంగాల్లో పరిశోధన, ఆవిష్కరణలు, స్టార్టప్‌లకు ఇది వేదికగా నిలవనుందని చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ క్వాంటన్ వ్యాలీ ప్రాజెక్టు ద్వారా విద్య, పరిశ్రమ, పరిశోధన సంస్థల మధ్య సమన్వయం పెరగనుందని తెలిపారు. ప్రముఖ విశ్వవిద్యాలయాలు, జాతీయ-అంతర్జాతీయ పరిశోధనా సంస్థలు, టెక్నాలజీ కంపెనీలతో భాగస్వామ్యాల ద్వారా అమరావతిని క్వాంటమ్ టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అడుగులు వేస్తున్నారనిఅన్నారు.

క్వాంటం టెక్నాలజీ భవిష్యత్తులో సైబర్ భద్రత, ఆరోగ్య రంగం, ఫైనాన్స్, అంతరిక్ష పరిశోధన వంటి కీలక రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురానుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అలాంటి సమయంలో అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు కావడం వల్ల దేశీయ ప్రతిభకు ప్రపంచ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.

ఈ వ్యాలీ ద్వారా యువతకు అధునాతన శిక్షణ, పరిశోధన అవకాశాలు పెరగడమే కాకుండా, పెద్ద ఎత్తున ఉపాధి లభిస్తుందని చెప్పారు. స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేస్తూ, ఆవిష్కరణలకు అనుకూల వాతావరణాన్ని కల్పించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యమన్నారు..

అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు రాష్ట్ర అభివృద్ధికి మాత్రమే కాకుండా, భారతదేశాన్ని గ్లోబల్ క్వాంటం టెక్నాలజీ మ్యాప్‌పై మరింత బలంగా నిలబెట్టే కీలక అడుగుగా భావిస్తున్నామని వెల్లడించారు.

# కొత్తపేట కానిస్టేబుల్ అబ్దుల్ ఉస్మాన్ మృతి

- పార్థివ దేహానికి ఘన నివాళులు
- కుటుంబానికి ఆర్థిక సాయం





**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** కొత్తపేట పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ అబ్దుల్ ఉస్మాన్ శనివారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న ఆయన చివరకు ప్రాణాలు కోల్పోయారు.

ఈ విషాద వార్త తెలుసుకున్న జిల్లా పోలీస్ అధికారులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, అంత్యక్రియల నిమిత్తం రూ. 1 లక్ష ఆర్థిక సహాయం అందజేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. మృతుని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గుంటూరు ఈస్ట్ డీఎస్పీ అబ్దుల్ అజీజ్ నాయకత్వంలో, కొత్తపేట సీఐ వీరయ్య చౌదరి, లాలాపేట సీఐ శివ ప్రసాద్, కొత్తపేట ఎస్సై రమేష్, జిల్లా పోలీస్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ మరియు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కానిస్టేబుల్ లక్ష్మయ్య, అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఏఎస్ఐ కరుణాకర్ తదితరులు కలిసి, పొన్నూరు రోడ్డులోని గొలుసుకొండలరావు నగర్‌లో ఉన్న మృతుని నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి మొత్తం రూ. 1 లక్ష నగదును అందజేశారు. ఇందులో మట్టి ఖర్చులకు రూ. 25 వేలు, విడో ఫండ్ నుంచి రూ. 25 వేలు, ఫ్లాగ్ ఫండ్ నుంచి రూ. 50 వేలు చొప్పున మంజూరు చేశారు. అలాగే కొత్తపేట పోలీస్ స్టేషన్ తరఫున సీఐ వీరయ్య చౌదరి రూ. 10 వేల నగదును కుటుంబానికి అందించారు.

అబ్దుల్ ఉస్మాన్ 1991లో ఉమ్మడి గుంటూరు జిల్లా పోలీస్ విభాగంలో కానిస్టేబుల్‌గా చేరి, అప్పటి నుంచి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తూ అంకితభావంతో సేవలందించారు.

# దళిత యువకులది ముమ్మాటికీ హత్య

- ఎమ్మార్పీఎస్,ఎంఈఎఫ్ దళిత ప్రజా సంఘాలు
- యువకుల మరణంపై పలు అనుమానాలు



**బ్రహ్మంగారి మఠం(జర్నలిస్ట్ ఫైల్):** బ్రహ్మంగారి మఠం మండల కేంద్రమైన జోకుపల్లి సమీపంలోని తెలుగు గంగ రిజర్వాయర్ కాలువలో గురువారం నాడు గుండాపురం గ్రామానికి చెందిన ఓబులేష్ మరుసటి రోజు అదే కాలువలో మృతి చెందిన ముడమాల గ్రామానికి చెందిన సతీష్ మరణం పట్ల పలు అనుమానాలు ఉన్నాయని ఎమ్మార్పీఎస్ ఎంఈఎఫ్ దళిత ప్రజా సంఘాలు ఆదివారం పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి ఆరోపించారు స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయం ఎదుట ఉండే అంబేద్కర్ విగ్రహం వద్ద మృతులకు న్యాయం చేయాలని మృతి చెందిన యువకులు ఇద్దరు దళితులని దళితులకు బ్రహ్మంగారి మఠం మండలంలో స్వేచ్ఛ లేకుండా పోతుందని ఇప్పటికీ నలుగురు దళితులు హత్య చేయబడ్డారని ఇలా రోజురోజుకు దళితులపైన హత్యలు జరుగుతూనే ఉన్నాయని నేడు జరిగిన ఓబులేష్ సతీష్ మరణం సాధారణంగా జరిగింది కాదని ముమ్మాటికి ఇది హత్య చేయబడిందేనని వారు ఆరోపించారు స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ ఎమ్మార్పీఎస్ ఎంఈఎఫ్ దళిత సంఘాలు కలిసి యువకుల మరణాలకు సంబంధించిన అనేక విషయాలు వారితో చర్చించారు మృతి చెందిన యువకుల మరణాల వెనుక అనేక అనుమానాలు తమకు ఉన్నాయని ఇది ముమ్మాటికీ హత్యలే అని వారు ఎస్సైకి తెలిపారు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు యువకులకు న్యాయం జరిగే వంకూ తమ పోరాటం కొనసాగిస్తామని ఈ మృతుల అంశంలో వారి కుటుంబాలకు న్యాయం జరగని ఎడల తమ నాయకుడు మందకృష్ణ మాదిగ స్వయంగా వచ్చి ఇక్కడ ధర్నా నిర్వహిస్తారని వారు తెలియజేస్తూ అలాగే ఇది హత్యకోణంలో పోలీసులు దర్యాప్తు వేగవంతం చేసి ఎవరైతే నిందితులు ఉన్నారు వారిని పట్టుకుని చట్టబద్ధంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని వారు హెచ్చరించారు అలాగే మృతి చెందిన సతీష్ ఓబులేష్ కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయంగా ఆదుకోవాలని వారు ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఈశ్వరయ్య జిల్లా అధ్యక్షులు రాజు ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు పిచికే బాబు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు యంబడి ఈశ్వరయ్య, ఎమ్మార్పీఎస్ మైదుకూరు నియోజకవర్గం అధ్యక్షులు వెంకటేష్ భీమటం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు జ్ఞానేశ్వర్ రాష్ట్ర నాయకులు నారాయణ మాదిగ ఎంఈఎఫ్ అధ్యక్షులు గురయ్యా దళిత ప్రజాసంఘ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులుగా కానాల ప్రమాణ స్వీకారం

- ముఖ్యఅతిథిగా హాజరైన ఇన్చార్జి మంత్రి సవిత



**కడప (జర్నలిస్ట్ ఫైల్):** కడప జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులుగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కానాల మల్లికార్జున్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు ఈ ప్రమాణ స్వీకారం మహోత్సవానికి జిల్లా అధ్యక్షులు భూపేష్ రెడ్డి ఎమ్మెల్యేలు పుట్టా సుధాకర్ యాదవ్ నంద్యాల వరదరాజు రెడ్డప్ప గారి మాధవి పుత్తా చైతన్య రెడ్డి పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి పులివెందుల టిడిపి ఇన్చార్జి బీటెక్ రవి డిసిసిబి చైర్మన్ వాకాటి సూర్యనారాయణ రెడ్డి పుత్త నర్సింహారెడ్డి మల్లెల లింగారెడ్డి బద్వేల్ టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి సమక్షంలో ప్రమాణ స్వీకారం మహోత్సవం నిర్వహించారు.

అనంతరం కానాల మల్లికార్జున్ రెడ్డి జిల్లా అధ్యక్షులు భూపేష్ రెడ్డిని గజమాలతో ఘనంగా సత్కరించారు. ప్రమాణ స్వీకారం మహోత్సవంలో బ్రహ్మంగారి మఠం మండలం నుండి ఎంపీపీ వీరనారాయణరెడ్డి టిడిపి మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి సొసైటీ చైర్మన్ ఎల్లటూరి సాంబశివరెడ్డి మైకులు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శీలం నరసింహా గౌడ్ టిడిపి నాయకులు ఆవుల దస్తగిరి నాయుడు ప్రసాద్ గౌడ్ ఖాదర్ విలేకరులు పత్తి సురేష్ అంబిశెట్టి వెంకటసుబ్బయ్య అరవ రఘు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు గుంటూరులో ప్రత్యేక రోడ్ సేఫ్టీ డ్రైవ్

- 933 వాహనాలపై కేసులు... రూ.5.76 లక్షల జరిమానా



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టిన జిల్లా పోలీస్ యంత్రాంగం ఆదివారం సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7 గంటల వంకు "ప్రత్యేక రోడ్ సేఫ్టీ డ్రైవ్" నిర్వహించింది.

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ డ్రైవ్‌లో రోడ్డు భద్రతా నియమాలు ఉల్లంఘించిన 933 వాహనాలపై కేసులు నమోదు చేసి రూ. 5,76,590 జరిమానా విధించారు. అలాగే 72 వాహనాలను సీజ్ చేశారు. మొత్తం 2,436 వాహనాలను తనిఖీ చేశారు. జిల్లాలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్న జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల రహదారులను గుర్తించి ఈ డ్రైవ్ నిర్వహించారు. హైవేలను కవర్ చేసే పోలీస్ స్టేషన్లు, హైవే ఎంట్రీ–ఎగ్జిట్ పాయింట్లు, బ్లాక్ స్పాట్స్, హాట్ స్పాట్స్, ప్రమాదకర మలుపులు, రహదారులు కలిసే ప్రాంతాలను ప్రత్యేకంగా పరిశీలించారు.

ప్రమాదాలకు ప్రధాన కారణాలైన ట్రిబుల్ రైడింగ్, అతివేగం, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్, మైనర్ల డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలపై కఠినంగా తనిఖీలు చేపట్టారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై, సీఐ స్థాయి అధికారుల నేతృత్వంలో బృందాలు ఈ డ్రైవ్‌లో పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు అవసరమైన చోట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, సర్వీస్ రోడ్లపై స్పీడ్ బ్రేకర్లు నిర్మించడం, బ్లాక్ స్పాట్స్, హాట్ స్పాట్స్ వద్ద రేడియం స్టిక్కర్లు అమర్చడం వంటి చర్యలు చేపట్టాలని ఎస్పీ సూచించారు. జిల్లాలో ప్రాణనష్టం తగ్గించేందుకు ఈ ప్రత్యేక రోడ్ సేఫ్టీ డ్రైవ్ కీలక పాత్ర పోషిస్తుందని పోలీస్ అధికారులు తెలిపారు.

## మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి



- రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ సహాయం
- సొంత వాహనంలో క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించిన ఎమ్మెల్యే

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి మరోసారి తన ఉదారతను, మానవత్వాన్ని చాటుకున్నారు. ఆదివారం కొండవీడులో జరుగుతున్న ఉత్సవాలకు హాజరైన అనంతరం తిరుగు ప్రయాణంలో ఉండగా, ఫిరంగిపురం -కొండవీడు మధ్య రహదారిలో ద్విచక్ర వాహనం పై ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు ప్రమాదానికి గురై కారును ఢీకొని తీవ్రంగా గాయపడిన విషయాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి గమనించారు.

వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆలస్యం చేయకుండా వెంటనే క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించారు. రక్తస్రావంతో బాధపడుతున్న వారిని తక్షణమే తన స్వంత వాహనంలో గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి (జీజీహెచ్)కు తరలించారు. ఆసుపత్రికి చేరుకున్న వెంటనే అక్కడ గాయపడిన వారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు. బాధితులకు అవసరమైన అన్ని రకాల చికిత్సలు అందేలా వ్యక్తిగతంగా పర్యవేక్షించారు.

ఎలాంటి పరిచయం లేని తమను ప్రమాద సమయంలో ఆదుకుని, ప్రాణాలు కాపాడేందుకు ముందుకు వచ్చిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి మానవత్వానికి క్షతగాత్రులు మరియు వారి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా ప్రతినిధి అంటే కేవలం పాలన పరమైన బాధ్యతలు మాత్రమే కాక, ప్రజల కష్టాల్లో తోడుండడమనే విషయాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి మరోసారి ఆచరణలో చూపించారని స్థానికులు ప్రశంసిస్తున్నారు.

## సమాజాన్ని సంస్కరణల వైపు నడిపిన త్రిపురనేని రామస్వామి చౌదరి




- ఘనంగా రామస్వామి చౌదరి పురస్కార సభ

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) :** గుంటూరు, బ్రాడీపేటలోని సిపిఎం కార్యాలయంలో ఆదివారం కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరి పురస్కార సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మాట్లాడారు. మనల్ని మనం ప్రశ్నించుకుంటూ సన్మార్గంలో నడిచేందుకు , సమాజ సంస్కరణల కోసం రామస్వామి చౌదరి గారి రచనలు దోహదం చేస్తాయి. వారి ఆలోచనలను, స్ఫూర్తిని ప్రస్తుతం యువతీ యువకులు ఆచరించేలా విద్యాసంస్థల్లో కార్యక్రమాలు రూపొందించాల్సిన ఆవశ్యకత ఉంది. అసభ్య పదజాలం వాడని, అవినీతి చేయని వారే మంచి రాజకీయ నాయకులు అనే పరిస్థితి ప్రస్తుత సమాజంలో వచ్చింది. కానీ రాజకీయ నాయకుడంటే.. సమాజంలోని విద్వేషాలను, కులవివక్షతను, అవినీతిని రూపుమాపి.. అందరినీ సమిష్టిగా ఉంచేలా, సమాన అవకాశాలు కల్పించాల్సి ఉంది. అలాంటి మార్పు కోసమే మనమంతా కృషి చేయాల్సి ఉంది. రామస్వామి ఇలాంటి సమాజం కోసమే కృషి చేశారు. స్వాతంత్ర్యం మన దేశానికే కాదు, మన ఆలోచనలకు కూడా రావాల్సిన అవసరం ఎంతో ఉంది, ఏది తప్పు ఏది ఒప్పు అని ఆలోచించే సంపూర్ణ నడవడిక అందరిలోనూ రావాలి. ఈ కార్యక్రమంలో కేఎస్ లక్ష్మణరావు , డొక్కా మాణిక్య వరప్రసాద్ , వల్లం రెడ్డి లక్ష్మణ్ రెడ్డి గారు, ఏబీ వెంకటేశ్వరరావు , చల్లపల్లి స్వరూప రాణి , కే. జయసుధ పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన బి . మఠం ఎంపీపీ



**బ్రహ్మంగారిమఠం(జర్నలిస్ట్ ఫైల్) :** బ్రహ్మంగారిమఠం ఎంపీపీ చిలేకంపల్లి వీరనారాయణరెడ్డి మరియు అతని సోదరులు ప్రొద్దుటూరులో శనివారం మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో టిడిపిలో చేరారు. ఆయనతోపాటు తన సోదరులు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు నాగేశ్వర్ రెడ్డి మల్లెపల్లి ఉపసర్పంచ్ కొండారెడ్డి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు బ్రహ్మంగారిమఠం మండలం గతంలో మునుపెన్నడూ లేనివిధంగా ఎమ్మెల్యే నేతృత్వంలో అభివృద్ధివైపు పరుగులు పెడుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి సొసైటీ చైర్మన్ సాంబశివారెడ్డి మైదుకూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శీలం నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక చందాదారులుగా చేరాలని అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

# బీజేపీ కార్యకర్తలు సమాజ సేవలోనూ ముందుండాలి



○ కమల వికాసం కార్యక్రమంలో పీవీఎన్ మాధవ్ పిలుపు

**తిరుపతి (జర్నలిస్ట్ ఫైల్):** బీజేపీ కార్యకర్తలు కేవలం పార్టీ కార్యక్రమాలకే పరిమితం కాకుండా, సమాజంలో జరుగుతున్న సేవా కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొనాలని ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. తిరుపతిలోని కచాపి ఆడిటోరియంలో నిర్వహించిన 'కమల వికాసం' కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధానంలో చోటు చేసుకున్న కల్తీ లడ్డూ, కల్తీ నెయ్యి వ్యవహారాలు భక్తుల మనోభావాలను తీవ్రంగా కించపరిచాయని విమర్శించారు. దేవుడి పేరుతో జరిగిన ఈ అవినీతికి బాధ్యులైన వారందరికీ తప్పకుండా శిక్ష పడుతుందని అన్నారు. దేవాలయాల పవిత్రతను కాపాడటానికి బీజేపీ ఎల్లప్పుడూ పోరాడుతుందని స్పష్టం చేశారు. బీజేపీ జోలికి ఎవరైనా వస్తే చూస్తూ ఊరుకోమని, హిందూ దేవాలయాల పరిరక్షణే పార్టీ ధ్యేయమని చెప్పారు. ఈ సందర్భంగా జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ, సామంచి శ్రీనివాస్ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తిరుపతిలో అనేక విజయవంతమైన కార్యక్రమాలు జరిగాయని ప్రశంసించారు. రాబోయే రోజుల్లో పార్టీ మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, అశోక్ రాజు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పనతల సురేష్, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు నిషిత రాజు, మాజీ తిరుపతి పార్లమెంట్ సభ్యుడు వరప్రసాదరావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు డాక్టర్ నరేష్ బాబు, బీడీ బాలాజీతో పాటు వివిధ మోర్చాల జిల్లా అధ్యక్షులు, ఇతర జిల్లాల బీజేపీ అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఐదు నెలల జీతాలు రాక వొకేషనల్ ఉపాధ్యాయుల ఆవేదన



○ ఆర్థిక, మానసిక సంక్షోభంలో వందలాది కుటుంబాలు

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్రంలో జాతీయ నైపుణ్య అర్హతల వ్యవస్థ (ఎన్ఎస్క్యూఎఫ్) కింద అమలవుతున్న వొకేషనల్ విద్యా కార్యక్రమంలో పనిచేస్తున్న వందలాది ఉపాధ్యాయులకు మూడో పక్ష సంస్థల ద్వారా చెల్లించాల్సిన జీతాలు గత ఐదు నెలలుగా అందక తీవ్ర ఆర్థిక, మానసిక సంక్షోభంలోకి నెట్టబడ్డారని ఆప్తా పూర్వ అధ్యక్షుడు, అఖిల భారత ప్రాథమిక ఉపాధ్యాయ సమాఖ్య జాతీయ కార్యనిర్వహక కార్యదర్శి ఎ.జి.ఎస్. గణపతి రావు తెలిపారు.

జీతాలు రాకపోవడంతో నెలనెలా అప్పుల మీదే జీవనం సాగిస్తున్నామని, ఇంట్లో సరుకులు కొనలేని స్థితి ఏర్పడిందని, పిల్లల చదువు ఖర్చులు, తల్లిదండ్రుల వైద్య అవసరాలు తీర్చలేక కుటుంబాలు సతమతం అవుతున్నాయని ఆయన చెప్పారు. ఈ పరిస్థితుల కారణంగా కొందరు వొకేషనల్ ఉపాధ్యాయులు మానసికంగా పూర్తిగా కుంగిపోయి, ఆత్మహత్య ఆలోచనలు వస్తున్నాయని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలు, ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ పాఠశాలలు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలు వంటి విద్యాసంస్థల్లో వొకేషనల్ ఉపాధ్యాయులు నిరంతరం సేవలు అందిస్తున్నప్పటికీ, వారి కష్టానికి తగిన ఫలితం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మానవ వనరుల శాఖ మంత్రి లోకేశ్‌కు శుక్రవారం లేఖ రాసినట్లు తెలిపారు. మానవీయ దృష్టితో స్పందించి, పెండింగ్‌లో ఉన్న ఐదు నెలల జీతాలను తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల భద్రత, గౌరవం కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని, సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

# రేపటి తరాలకు ఉజ్వల భవిష్యత్తు నిచ్చే క్వాంటం వ్యాలీ



○ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ సంస్థ చైర్మన్ మన్నవ వెల్లడి

○ ఇండియాలో తొలి క్వాంటం వ్యాలీ ఇదే

○ ఐటీ రంగంలో దూసుకుపోతున్న రాష్ట్రం

○ యువతకు భవిష్యత్తులో మంచి ఉద్యోగ అవకాశాలు

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):** అమరావతిలో భారతదేశ తొలి క్వాంటం వ్యాలీ శంకుస్థాపన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్, ఐటీ మంత్రి నారా లోకేష్ తో కలిసి శనివారం ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మన్నవ మాట్లాడుతూ... క్వాంటమ్ వ్యాలీ రేపటి భవిష్యత్తు అని, ఆ భవిష్యత్తుకు చిరునామా అమరావతి అని అన్నారు. ఐటీ నుంచి డీప్ టెక్ వరకు రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజనరీ నాయకత్వమే అని పేర్కొన్నారు. క్వాంటమ్ టెక్నాలజీ భవిష్యత్తుకు స్పష్టమైన దిశ చూపిస్తున్న యువ నాయకుడు నారా లోకేష్, రాష్ట్రాన్ని ఆధునిక సాంకేతిక యుగంలోకి తీసుకెళ్లే కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌ను ఆధునిక సాంకేతిక హబ్‌గా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం విప్లవాత్మక ముందడుగులు వేస్తోందని అన్నారు. టెక్నాలజీ అభివృద్ధిని రాష్ట్ర అభివృద్ధికి సాధనంగా మార్చుతూ, క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్ట్ ద్వారా రాష్ట్ర యువతకు గ్లోబల్ స్థాయి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ఈ ప్రాజెక్ట్ రూపుదిద్దుకుంటోందని మన్నవ మోహనకృష్ణ స్పష్టం చేశారు.

# కొండవీడు కోట చారిత్రక వైభవాన్ని విశ్వవ్యాప్తం చేస్తాం

○ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్

○ కొండవీడు ఘాట్ రోడ్డు నిర్మాణం అద్భుతం - ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుపై ప్రశంసల జల్లు

○ కొండవీడు అభివృద్ధికి కేంద్రం నుండి రూ. 110 కోట్ల నిధుల సాధనకు కృషి చేస్తామని హామీ

○ పర్యాటక క్యాలెండర్‌లో 'కొండవీడు ఉత్సవాలు' చేరుస్తామని వెల్లడి




**నరసరావుపేట (జర్నలిస్ట్ ఫైల్):** చారిత్రక వారసత్వ సంపదకు నిలయమైన కొండవీడు కోట వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పేలా పర్యాటక రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. పల్నాడు జిల్లాలో నిర్వహిస్తున్న కొండవీడు కోట ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుతో కలిసి కొండపై ఉన్న చెరువులో బోటింగ్ చేయడమే కాకుండా, అక్కడ ఏర్పాటు చేసిన స్టాళ్లను, ఫల ప్రదర్శనలను మరియు సైకత శిల్పాలను సందర్శించి ఆనందం వ్యక్తం చేశారు.

**అభివృద్ధి పనులపై ప్రశంసలు :** ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ కొండవీడు ఘాట్ రోడ్డును చరిత్రలో నిలిచిపోయేలా తీర్చిదిద్దిన తీరును కొనియాడారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కృషిని, జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల మరియు యంత్రాంగం యొక్క సమన్వయాన్ని ఆయన అభినందించారు. కొండవీడు కోటలో రాజుల కాలం నాటి 'వాటర్ మేనేజ్మెంట్' (నీటి నిర్వహణ) ప్లానింగ్ అద్భుతమని, దానిని నేటి తరానికి వివరించాల్సిన అవసరం ఉందన్నారు.

**గత ప్రభుత్వ వైఫల్యాలపై విమర్శలు :** గడిచిన ఐదేళ్లలో పర్యాటక రంగం కుంటుబడిందని మంత్రి దుర్గేష్ విమర్శించారు. కళాకారులను, సాహిత్యాన్ని గత ప్రభుత్వం విస్మరించిందని, అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పర్యాటకానికి పునర్జీవం పోసిందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు విజన్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలు, మంత్రి లోకేష్ సమర్థతతో పర్యాటక రంగం పరుగులు పెడుతోందని తెలిపారు.

**పర్యాటక సర్క్యూట్ కు మరియు నిధుల మంజూరుకు హామీ :** కొండవీడు కోట అభివృద్ధికి సంబంధించి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సమర్పించిన డీపీఆర్ ను కేంద్ర ప్రభుత్వానికి పంపినట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. కేంద్రం నుండి రూ. 110 కోట్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కొండవీడు, అమరావతి బుద్ధిస్ట్ సర్క్యూట్ మరియు కోటప్పకొండలను కలుపుతూ ప్రత్యేక పర్యాటక సర్క్యూట్ ఏర్పాటు చేస్తామన్నారు. పిపిపి పద్ధతిలో రిసార్టులు, స్టార్ హోటళ్ల నిర్మాణం ద్వారా ఉపాధి కల్పిస్తామని, ఇందుకోసం ఇప్పటికే రూ. 30 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించామని తెలిపారు.

కొండవీడు కోట ఫెస్టివల్ సందర్భంగా పర్యాటకుల కోసం ఏర్పాటు చేసిన హెలికాప్టర్ రైడ్, ట్రెక్కింగ్ మార్గాలు మరియు ఇతర మౌలిక వసతులపై మంత్రి దుర్గేష్ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి ఏటా ఈ ఉత్సవాలను నిర్వహించేలా పర్యాటక శాఖ ఈవెంట్ క్యాలెండర్‌లో కొండవీడు ఉత్సవాలను పొందుపరుస్తామని స్పష్టం చేశారు. "పల్నాడు పౌరుషాల పురిటిగడ్డ" అని కొనియాడిన మంత్రి దుర్గేష్, ప్రముఖ కవి శ్రీనాధుడి పద్యాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు మరియు వేలాదిగా తరలివచ్చిన సందర్శకులు పాల్గొన్నారు.

# తిరుమల లడ్డు పవిత్రతను భగ్నం చేసిన వైసిపి నేతలకు మాట్లాడే నైతికహక్కు లేదు

○ మంత్రి నాదెండ్ల మనోహర్



**తెనాలి (జర్నలిస్ట్ ఫైల్):** భక్తుల మనోభావాలను గౌరవించడమే నిజమైన ధర్మరక్షణయని, తిరుమల లడ్డు వ్యవహారంపై మాట్లాడే నైతిక హక్కు వైసీపి నేతలకు లేదని, రాజకీయంగా వ్యక్తులపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్న వైసిపి నాయకుల తీరును ప్రజలు గమనించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదివారం మీడియాతొ తమ అభిప్రాయాలు పంచుకున్నారు. పవిత్రమైన తిరుమల లడ్డు వ్యవహారాన్ని రాజకీయ కక్షసాధింపుగా మలిచే ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఇది ఏ రాజకీయ పార్టీకి సంబంధించిన అంశం కాదని, కోట్లాది భక్తుల మనోభావాలకు సంబంధించిన అత్యంత సున్నితమైన అంశమన్నారు.

తిరుమల లడ్డు విషయంలో కల్తీ జరిగిందన్న అంశంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో జరిగిన విచారణలో, సీబీఐ నివేదిక స్పష్టమైన వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చినప్పటికీ, వైసీపీ నాయకులు ఎదురుదాడి ధోరణితో మాట్లాడటం దుర్మార్గమని అన్నారు.

60 లక్షల లీటర్లుగా చెప్పబడిన నెయ్యిలో ఒక్క చుక్క నెయ్యి కూడా లేదని నివేదిక స్పష్టం చేసిన తరువాత కూడా మాట్లాడే నైతిక హక్కు వైసీపీ నాయకులకు లేదని ఆయన్నారు.

అయోధ్యకు పంపిన లడ్డుల విషయంలో "ప్రత్యేక నెయ్యి వాడాం" అని వైసీపీ నాయకులు చెబుతున్న మాటలే, తిరుమలలో వాడుతున్న నెయ్యి అసలు నెయ్యి కాదన్న విషయం వారికి ముందే తెలుసన్నదానికి నిదర్శనమని మంత్రి వ్యాఖ్యానించారు.

నిజంగా అయోధ్యకు పంపిన లడ్డుల కోసం ప్రత్యేకంగా నెయ్యిని తెప్పించారంటే, మిగిలిన లడ్డుల తయారీలో వాడిన పదార్థాల విషయంలో ఐదేళ్లుగా ప్రజలను ఎలా మోసం చేశారో వారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని ఒక డైరీ సంస్థ నుంచి 1005 కిలోలు, పలమనేరులోని మరో సంస్థ నుంచి మరో 1005 కిలోల నెయ్యిని ప్రత్యేకంగా తెప్పించి అ-యోధ్య లడ్డుల కోసం వాడామని చెప్పడం అత్యంత బాధాకరమని అన్నారు.

తిరుమల లడ్డులు అన్నీ తిరుమలలోనే తయారవుతాయని, వేర్వేరు ప్రాంతాల నుంచి వేర్వేరు పదార్థాలు పంపించి లడ్డులు తయారు చేయడం సాధ్యమేనా అని ప్రశ్నించారు.

ఈ వ్యవహారాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగతంగా బురదజల్లె ప్రయత్నాలను సమాజం గమనించాలని, స్పందించాలని మంత్రి పిలుపునిచ్చారు.

ఉప మంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచన ఎప్పుడూ హిందూ ధర్మాన్ని కాపాడడమే తప్ప, ఇతర మతాలను కించపరచడం కాదని స్పష్టం చేశారు.

తిరుమలలో జరిగిన ఈ తప్పిదంపై సమగ్ర ప్రక్షాళన జరగాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఈ అంశాన్ని రాజకీయాలకతీతంగా తీసుకుని, మఠాధిపతులు, పీఠాధిపతులు, ధార్మిక పెద్దలు, సమాజంలోని బాధ్యతగల వ్యక్తులు అందరూ కలిసి ఒక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి వాస్తవాలు తెలుసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

తప్పు జరిగిందని అంగీకరించి, భక్తుల మనోభావాలకు క్షమాపణ చెప్పాల్సిన వారు ప్రెస్ మీట్లు పెట్టి ఎదురుదాడి చేయడం, ఆదో పైశాచిక ఆనందమన్నారు.

తిరుమలతో పాటు ఇతర ఆలయాల్లో కూడా లడ్డు సరఫరా ద్వారా భక్తుల మనోభావాలకు తీవ్రంగా దెబ్బ తగిలిన విషయాన్ని గుర్తించి, సమాజం అప్రమత్తంగా ఉండాలని కోరారు. ధర్మాన్ని కాపాడటం అంటే ద్వేషం కాదు -భక్తుల మనోభావాలను గౌరవించడమే నిజమైన ధర్మరక్షణ. ఈ అంశంపై ప్రతి హిందూ భక్తుడు ధైర్యంగా మాట్లాడాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు.

# నీటి నిల్వలను తొలగిద్దాం -దోమల వృద్ధిని అరికడదాం

○ సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్



**తెనాలి (జర్నలిస్ట్ ఫైల్):** తెనాలి పట్టణంలోని పద్మశాలిపేటనందు ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీ కంఠ ఉమాకాంత్ మాట్లాడుతూ ప్రజలు తమ ఇంటి పరిసరాలతో పాటు తమ ఇంటి లోపల కూడా నిల్వ నీటిలను వారానికొక్కసారైనా మార్చుకొనుట ద్వారా దోమలు గుడ్లు పెట్టుటకు అవకాశం ఉన్న మూలాలు తొలగిపోతాయని తద్వారా దోమలు గుడ్లు పెట్టడం తగ్గి దోమల యొక్క సంకే తగ్గుతుందని తద్వారా వాటి ద్వారా వ్యాపించి మలేరియా డెంగ్యూ చికెన్ గునియా మెదడువాపు బోదకాలు జికా వైరస్ వంటి వ్యాధుల ప్రబలతను మరియు వాటిని అరికట్టుటకు అవకాశం కలుగుతుందని తెలిపారు.

తెనాలి పట్టణ యు ఎల్ బి ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి చెక్ క్లీన్ కవర్ విధానాన్ని ప్రతి ఒక్కరు పాటించాలని అనగా వారానికి ఒక్కసారి నీటి నిల్వలను చెక్ చేసుకుని వాటిని శుభ్రపరచుకొని మూతలు పెట్టుకొనుట ద్వారా దోమలు నీటిపై వాలి గుడ్లు పెట్టడానికి అవకాశం ఉండదని తద్వారా దోమ యొక్క పుట్టుకను ఆపుటకు అవకాశం కలుగుతుందని కనుక ప్రజలు ఇంటిలోనూ ఇంటి పరిసరాలలోనూ ఎక్కడ నీటిని నిలవలు లేకుండా చూసుకొనవలెనని కోరారు . దోమ తెరలు వాడుట ద్వారా పూర్తి వస్త్రధారణ ధరించుట ద్వారా సాయంత్రం వేళలో కిటికీలు తలుపులు వేసుకునుట ద్వారా దోమకు కార్డు నుండి తప్పించు కొంటెకు అవకాశం కలుగుతుందని ప్రజలు ఈ జాగ్రత్తలు పాటించాలని కోరారు ఈ కార్యక్రమంలో మలేరియా సూపర్వైజర్స్ దీపాల శ్రీనివాసరావు, హెల్త్ అసిస్టెంట్స్ , ఏఎన్ఎం భాగ్యలక్ష్మి ,ఆశా కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

# దేవరపల్లి ఘటనపై సిఎం ఆగ్రహం



## బాధ్యులపై చర్యలకు ఆదేశం

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** పోలవరం జిల్లా రంపచోడవరంలోని దేవరాపల్లి ఆశ్రమ బాలుర వసతిగృహంలో విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఘటనపై రేపటి లోగా పూర్తి నివేదికను అందజేయాలని కలెక్టర్‌ను అదేశించారు. రంపచోడవరం ఏరియా అస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సీఎం ఆదేశించారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై తనకు నివేదించాలన్నారు. ఘటనపై రేపటి లోగా పూర్తి నివేదికను అందజేయాలని కలెక్టర్‌ను అదేశించారు. ఘటనకు కారకులపై శాఖా పరమైన చర్యలతో పాటు, అవసరమైతే క్రిమినల్ చర్యలు కూడా తీసుకోవాలని సీఎం ఆదేశాలు జారీచేశారు. దేవరాపల్లి ఆశ్రమ బాలుర వసతిగృహంలో 92 మంది విద్యార్థులకు వాంతులు, కడుపునొప్పి, జ్వరం, డయేరియా లక్షణాలు కనిపించటంతో హుటాహుటిన మారేడుమిల్లి, రంపచోడవరం ఏరియా ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్న విషయం తెలిసిందే.

# బీజేపీ 'మనసులో మాట' కార్యక్రమానికి రాష్ట్ర స్థాయి బృందం ఏర్పాటు

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** ప్రధానమంత్రి మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ప్రజలకు చేరువ చేసేందుకు నిర్వహించనున్న 'మనసులో మాట' కార్యక్రమానికి రాష్ట్ర స్థాయి కమిటీతో పాటు వివిధ విభాగాల బాధ్యులను నిర్వాహకులు ప్రకటించారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు నాగోతు రమేష్ నాయుడు ఇన్‌చార్జిగా, సునీల్ రెడ్డి కన్వీనర్‌గా వ్యవహరిస్తారని మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

కార్యక్రమ నిర్వహణ సౌలభ్యం కోసం రాష్ట్రాన్ని నాలుగు జోన్లుగా విభజించారు. ఉత్తరాంధ్ర జోన్‌కు సురేంద్ర మోహన్, జగదీష్; గోదావరి జోన్‌కు బొల్లిన నిర్మల కిషోర్, ఆదిత్యతో పాటు బీజేవైఎం బృందం; కోస్తా ఆంధ్ర జోన్‌కు మేకల హనుమంతరావు, కౌశిక్; రాయలసీమ జోన్‌కు కాపు రామచంద్రా రెడ్డి, హరికృష్ణలను ఇన్‌చార్జీలుగా నియమించారు. విశ్వవిద్యాలయాల సమన్వయ బాధ్యతలను సుబ్బరాజు (కడప), హరి (గుంటూరు), పాపారావు (కాకినాడ), నవీన్ (విజయనగరం)లకు అప్పగించారు. మీడియా విభాగ బాధ్యులుగా రవీంద్ర రెడ్డి, కొట్టే మల్లికార్జున్ వ్యవహరిస్తుండగా, సోషల్ మీడియా విభాగాన్ని కేశవకాంత్, నరేంద్ర వర్మ, ఒంగోలు బీజేవైఎం బృందం, వంశీ పర్యవేక్షించనున్నారు. వసతి ఏర్పాట్లకు ఉదయ్, విష్ణు, పాల శ్రీను బాధ్యతలు చేపట్టగా, రవాణా విభాగాన్ని ఇజేష్ యాదవ్, వినయ్, నరసరాజు సమన్వయం చేస్తారు. అతిథుల సమన్వయకర్తగా కృష్ణ చైతన్య శర్మ, మానిటరింగ్ ఆఫీస్ బాధ్యుడిగా నవనీత్ రెడ్డి, అన్ని మోర్చాల సమన్వయకర్తగా బండి ఆనంద్ నియమితులయ్యారు.

మండల అధ్యక్షులు, ఇన్‌చార్జీలు తమ పరిధిలోని పాఠశాలల సమాచారం సేకరించి, కమ్యూనికేషన్ కార్యకలాపాలను సమన్వయం చేస్తారని నిర్వాహకులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 'మనసులో మాట' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు వెల్లడించారు.

# విద్యకు నిధులే పునాది - పాఠశాల మౌలిక వసతులకు ప్రత్యేక బడ్జెట్ కావాలి

○ మనబడి - మన భవిష్యత్తు కార్యక్రమానికి బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇవ్వాలి

○ పెండింగ్ పాఠశాల భవనాల పూర్తికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

○ ప్రభుత్వానికి నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):**
అంతర్జాతీయ స్థాయికి తగినట్టుగా మార్చాలని ఉద్దేశంతో నాడు నేడు ద్వారా ప్రభుత్వం గతంలో కొన్ని వేల కోట్ల నిధులు ద్వారా పాఠశాల భవనాలను నిర్మించిందని వాటిలో కొన్ని పాఠశాలల భవనాలు 80 శాతం పూర్తి అయ్యి అసంపూర్తిగా అలాగే ఉన్నాయని ఈ పాఠశాలల భవనాలను పూర్తి చేసి విద్యార్థులకు ఉపయోగపరంగా చేయడం కోసం రాబోయే బడ్జెట్లో మనబడి మన భవిష్యత్తు కు ప్రత్యేక నిధులను కేటాయించాలని , అసంపూర్తిగా ఉన్న భవనాలు పూర్తి చేయాలని అవసరమైన మేర పాఠశాలకు అదనపు తరగతి గదులను నిర్మించాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కరణం హరికృష్ణ మరియు మాగంటి శ్రీనివాస రావు లు ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

గత రెండు సంవత్సరాల ఆర్థిక బడ్జెట్లో నిధుల లేమి కారణంగా ఈ పాఠశాలల మౌలిక వసతులు అలాగే ఉన్నాయి అని వీటిని పూర్తి చేయటం ద్వారా పాఠశాలలో మరింత ఆహ్లాదకరంగా మారుతాయి అని విద్యార్థులకు మరింత సౌకర్యంతంగా ఉంటుందని వివరించారు. పాఠశాలలో మౌలిక వసతుల కోసం దాతల సహకారంతో నిర్మించడం కంటే ప్రభుత్వమే వీటికి ప్రత్యేక నిధులను కేటాయించడం మంచిదని అభిప్రాయపడ్డారు. మన విద్యార్థులను అంతర్జాతీయ స్థాయి విద్యార్థులుగా తీర్చిదిద్దాలన్న సంకల్పం కు సరైన మౌలిక వసతుల కల్పన కూడా అవసరమని ఆ దిశగా రాబోయే బడ్జెట్లో నిధుల కేటాయింపు జరగాలని విజ్ఞప్తి చేశారు.

# రంగస్థల నీరాజనం... కళామతల్లికి గుంటూరు గడ్డపై పట్టాభిషేకం

○ అంతర్జాతీయ వేదికగా విరాజిల్లుతున్న వెంకటేశ్వర విజ్ఞాన మందిరం

○ దేశ-విదేశీ కళల సంగమంగా మూడో రోజుకు చేరిన 'భారత్ రంగ్ మహోత్సవం'





**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా సహకారంతో, యడ్లపాడు వేదిక (తెలుగు నాటక పరిషత్తుల అపూర్వ కలయిక) ఆధ్వర్యంలో గుంటూరు నగరంలో నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక 'భారత్ రంగ్ మహోత్సవం' మూడో రోజుకు చేరుకుని కళాప్రియులను మంత్రముగ్ధులను చేస్తూ విజయవంతంగా కొనసాగుతోంది. వేదిక అధ్యక్షులు డాక్టర్ ముత్తవరపు సురేష్‌బాబు సారథ్యంలో అంతర్జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ నాటకోత్సవాలు, తెలుగు నాటక రంగానికి కొత్త జవజీవాలను అందిస్తూ... గుంటూరును ఒక సాంస్కృతిక రాజధానిగా నిలబెడుతున్నాయి. దేశ--విదేశీ భాషలు, విభిన్న కళారూపాల సమ్మేళనంగా సాగుతున్న ఈ వేడుకలకు ప్రముఖ రచయితలు, కళాసంస్థలు, నాటక పరిషత్ నిర్వాహకులు, వేలాదిమంది కళాకారులు తరలివచ్చి కళామాతకు నీరాజనాలు అర్పిస్తున్నారు.

**మువ్వల సవ్వడి... జానపద కేళీ... విద్యార్థి గళాన కొండవీడు కావ్యం**

ఆదివారం మధ్యాహ్నం నుంచే శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం ప్రాంగణం సాంస్కృతిక జాతరను తలపించేలా కళా సందడితో కళకళలాడింది. బళ్లారి రాఘవయ్య ఓపెన్ థియేటర్ వేదికగా పాటలు, ఆటలు, కోలాటాలు, చెక్కభజనలు, డప్పు వాయిద్యాల విన్యాసాలు ప్రేక్షకులను ఉత్సాహపరిచాయి. చిలకలూరిపేట నవదుర్గా నాట్య ధార్మిక బృందం ప్రదర్శించిన శాస్త్రీయ-జానపద నృత్యాలు ఆకట్టుకోగా, నరసరావుపేట ఉపాధ్యాయుల సంఘం వారి కోలాట ప్రదర్శన ప్రేక్షకులను అబ్బురపరిచింది.

ముఖ్యంగా యడ్లపాడు నారాయణ పాఠశాల విద్యార్థులు కొండవీడు చారిత్రక ఘట్టాలను వివరిస్తూ పాడిన ప్రత్యేక గీతం శ్రోతలలో చారిత్రక స్ఫూర్తిని నింపింది.

అమరావతి అమరేశ్వర కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ, గుంటూరు దుర్గా ప్రసాద్ అకాడమీ కళాకారుల శాస్త్రీయ, జానపద అభినయాలు వేదికకు మరింత రమణీయతను చేకూర్చాయి.

**భాష వేరైనా భావం ఒక్కటే... సామాజిక మథనంపై కన్నడ కంచుకాగితం**

సాయంత్రం వేళ వెలుగుల మధ్య ప్రారంభమైన సభా కార్యక్రమం తెలుగు నాటక రంగ అభివృద్ధికి ఒక ప్రతీకగా నిలిచింది. జ్యోతి ప్రజ్వలన అనంతరం తెలుగు రాష్ట్రాల్లో నాటక రంగాన్ని బతికిస్తూ ముందుకు నడిపిస్తున్న వివిధ కళాపరిషత్ నిర్వాహకులను ఘనంగా సత్కరించడం నిర్వాహకుల సంస్కారానికి నిదర్శనంగా నిలిచింది.

అనంతరం కర్ణాటకకు చెందిన నటమిత్రాలు హవ్యాసి కళా సంఘం, తిరుత్తహల్లి వారు ప్రదర్శించిన 'ఆ వూరు – ఈ ఊరు' కన్నడ నాటకం నాటకోత్సవాల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది.

పల్లెటూరు-కుటుంబ నేపథ్యంతో సమాజంలోని లోపాలను నిర్భయంగా ప్రశ్నిస్తూ, ప్రేక్షకులను ఆలోచనల లోకంలోకి తీసుకెళ్లిన ఈ నాటకం

జి.బి. జోషి రచన కాగా, హులుగప్ప కట్టిమాని దర్శకత్వం వహించారు.

పూర్తి కన్నడ భాషలో ప్రదర్శించినప్పటికీ కళాకారుల హావభావాలు, అభినయాలు భాషా అవరోధాలను చెరిపివేస్తూ ప్రేక్షకులకు ఒక అనిర్వచనీయమైన అనుభూతిని మిగిల్చాయి.

**తెలుగు నేలపై అంతర్జాతీయ రంగస్థల పండుగకు అపూర్వ స్పందన**

అంతర్జాతీయ స్థాయి నాటకాలను తెలుగు నేలపైకి తీసుకువచ్చి, గుంటూరు గడ్డపై అపూర్వ నిర్వహణతో ముందుకు సాగుతున్న డాక్టర్ ముత్తవరపు సురేష్‌బాబును కళాకారులు, ప్రేక్షకులు హృదయపూర్వకంగా అభినందిస్తున్నారు. 'భారత్ రంగ్ మహోత్సవం' గుంటూరు నగరాన్ని సాంస్కృతిక కేంద్రంగా నిలిపే దిశగా ఒక చారిత్రక అడుగుగా కళావర్గాలు కొనియాడుతున్నాయి.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467